**పోలీసుల విచారణలో సహకరించని రవి**





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


**వందేమాతరం 150 సంవత్సరాల మహోత్సవం**





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 330 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 09 రూ - 03/- ఆదివారం 23 నవంబర్ 2025




### సత్యసాయి ఆశిస్సులతో
## అగ్రస్థానానికి భారత్

**సత్యసాయి విద్యాసంస్థ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి**

**సాయ సమాధి వద్ద నివాళి అర్పించిన రాధాకృష్ణన్**

**పుట్టపర్తి,నవంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** సత్యసాయి ఆశీస్సులతో 2047 నాటికి భారత్ అగ్రస్థానానికి చేరుతుందని ఆశిస్తున్నట్టు ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ తెలిపారు. సత్యసాయి విద్యాసంస్థ స్నాతకోత్సవంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉప రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నవంబర్ 22 విశిష్టత గురించి సీఎం చెప్పగానే వస్తానని చెప్పా. ఇప్పటికే దేశంలో ముగ్గురు ప్రముఖులు పుట్టపర్తిని

మిగతా2లో...

### విశ్వప్రేమకు ప్రతిరూపం
## సత్యసాయి

**● సాయి బోధనలు లక్షల మందికి మార్గనిర్దేశనం**

**● పుట్టపర్తి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము**



**పుట్టపర్తి,నవంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** సత్యసాయి మహాసమాధిని దర్శించుకోవడం తన అదృష్టమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శత జయంతి వేడుక ల్లో ఆమె పాల్గొన్నారు. సాయి కుల్వంత్ హాలులో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న అనతంరం రాష్ట్రపతి ప్రసంగించారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. ఆయన బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. ఆయన సందేశంతో కోట్ల మంది భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించారు. ఈ ట్రస్టుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపు తున్నానని రాష్ట్రపతి అన్నారు. పుట్టపర్తి సత్యసాయి మిగతా2లో...

### పెన్నే కదాని తృణీకరిస్తే
## గన్నై కూల్చింది

**కవులు, కళాకారులతోనే తెలంగాణ సాకారం**

**ఉద్యమకారులను నాటి పాలకులు విస్మరించారు**

**చదువుకోని అందెశ్రీ రాష్ట్ర గీతం అందించిన ఘనుడు**

**ఆయన లేకుండా తెలంగాణ ఉద్యమసభలు లేవు**

**అందెశ్రీ సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,నవంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారే ముందుండి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లారని అన్నారు. వారు లేకుంటే తెలంగాణ లేదని అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన అందెశ్రీ సంతాప సభలో సీఎం ప్రసంగించారు. ఉద్యమానికి కవులు, మిగతా2లో...

### తెలంగాణలో డిసిసి అధ్యక్షుల
## నియామకాలు

**ఎమ్మెల్యేలకు పలుచోట్ల పార్టీ అధ్యక్ష బాధ్యతలు**




## రాష్ట్రపతికి గవర్నర్, సిఎంల వీడ్కోలు

**రేవంత్‌తో మధ్యప్రదేశ్ సిఎం యాదవ్ భేటీ**



**హైదరాబాద్,నవంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్‌లో రాష్ట్రపతి దరౌపది ముర్ము పర్యటన ముగిసింది. ఒకరోజు పర్యటన కోసం వచ్చిన ఆమె శనివారం మధ్యాహ్నం ఇక్కడి నుంచి పుట్టపర్తికి మిగతా2లో...

### ప్రపంచ సంరక్షుడిగా
## హిందూ సమాజం

**● హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ప్రమాదం**

**● ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్**



**ఇంఫాల్,నవంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రపంచాన్ని నిలబెట్టడంలో హిందూ సమాజం కీలకమని రాష్ట్రీ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ఉనికి ఉండదని పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రతి దేశం అన్ని రకాల పరిస్థితులను చూసిందని, యునాన్ (గ్రీస్) మిస్ర్ (ఈజిప్టు), రోమ్ వంటి సామ్రాజ్యాలు, నాగరికతలు కనుమరుగైనా హిందూ సమాజం చెక్కుచెదరలేదని చెప్పారు. జాతుల మధ్య ఘర్షణలతో ఇటీవల కాలంలో అట్టుడికిన మణిపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మోహన్ భాగవత్ మాట్లాడుతూ, హిందూ సమాజం ధర్మానికి ప్రపంచ సంరక్షుడిగా ఉందన్నారు. భారత్ అంటే అమర నాగరికతకు పేరని, సమాజంలో అలాంటి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నందునే హిందూ కమ్యూనిటీ చెక్కుచెదరకుండా ఉందని, మిగతా2లో...



### దేశ అభివృద్ధిలో
## మైలురాయి

**- కొత్త లేబర్‌కోడ్‌పై చంద్రబాబు వ్యాఖ్య**

**అమరావతి, 22(పీసీడబ్ల్యూ న్యూస్):** కొత్త లేబర్ కోడ్స్.. భారత అభివృద్ధి దిశలో మైలురాయి అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. 1991 ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులుగా ఇవి నిలుస్తాయని చెప్పారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా మిగతా2లో...

### స్థానిక ఎన్నికల్లో 50శాతం మించకుండా
## రిజర్వేషన్లు

**- పంచాయితీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ**

**హైదరాబాద్,నవంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై జరుగుతున్న చర్చకు రేవంత్ సర్కార్ తెర దింపింది. తాజాగా ఇందుకు సంబంధించిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా మార్గదర్శకాలు జారీ చేసింది. రిజర్వేషన్ల ఖరారు కోసం పంచాయతీ రాజ్ శాఖ జీవో విడుదల చేసింది. పంచాయతీరాజ్ జీవో ప్రకారం రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్లు ఖరారు చేయనున్నారు. 50శాతం రిజర్వేషన్లు మిగతా2లో...

### అన్నపూర్ణ స్టూడియోను
## సందర్శించిన భట్టి

**- ఫిల్మ్, మీడియాలో విద్యార్థుల సృజనాత్మకతకు ఫిదా**

**- అక్కినేని నాగార్జున దంపతుల పట్టుదలకు అభినందన**



**హైదరాబాద్,నవంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** 2047నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ లక్ష్యంలో చిత్ర పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ భవిష్యత్తును నిర్మించడంలో చిరంజీవి, అక్కినేని నాగార్జున వంటి సీనియర్ సినీ దిగ్గజాల మద్దతు కోసం మేము ఎదురుచూస్తున్నామని అన్నారు. మంగళవారం అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ / మీడియాను సందర్శించి విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించారు. 1970లో కనీస మౌలిక సదుపాయాలు లేని ఈ ప్రాంతంలో దిగ్గజ అక్కినేని నాగేశ్వరరావు అన్నపూర్ణ స్టూడియోలను ఎలా స్థాపించారో, అప్పటి నుండి అది హైదరాబాద్‌లోని అత్యంత ముఖ్యమైన సాంస్కృతిక మరియు సినిమాటిక్ ల్యాండ్ మార్క్‌లలో ఒకటిగా ఎలా ఎదిగిందో గుర్తుచేసుకుంటూ, సంస్థ యొక్క గొప్ప వారసత్వాన్ని భట్టి విక్రమార్క ప్రశంసించారు. అన్నపూర్ణ కళాశాలలో ప్రపంచ స్థాయి చలనచిత్ర విద్య ద్వారా ఈ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడంలో నాగార్జున అక్కినేని, అమల అక్కినేని విజన్ ను ఆయన అబినందించారు. అన్నపూర్ణ కళాశాల విద్యార్థులు

మిగతా2లో...

### 5లక్షల కోట్ల భూములకు
## రెక్కలు

**5వేల కోట్లకే అస్మదీయులకు కట్టబెట్టే కుట్ర**

**ప్రభుత్వ తీరును తప్పపట్టిన హరీష్ రావు**



**హైదరాబాద్,నవంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** పారిశ్రామిక అవసరాల కోసం 50-60 ఏళ్ల కిందట కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. మిగతా2లో...

### మావోయిస్టు పార్టీకి
## మరో భారీ షాక్

**వరుస ఎన్‌కౌంటర్ల తరవాత 37మంది లొంగుబాటు**

**లొంగిపోయిన వారిలో కేంద్రకమిటీ సభ్యులు ఆజాద్**

**గణపతి తదితరులంతా అజ్ఞాతం వీడి రావాలన్న డిజిపి**



# పెన్నే కదాని తృణీకరిస్తే గన్నై కూల్చింది

(మొదటి పేజీ తరువాయి)

కళాకారులు ఇచ్చిన ఊపుతోనే తెలంగాణ సాకారమైందని, ఇది ఎవరూ కాదనలేని నిజమన్నారు. అంతేగాకాకుండా వారే తెలంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకుని మోసారని అన్నారు.. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన జయజయహే తెలంగాణ పాట రాశారు. బడికి వెళ్ళని అందె శ్రీ రాసిన జయ జయ హే తెలంగాణ గీతం రాసిన చరిత్ర తెలంగాణకు ఉంది అని రేవంత్ తెలిపారు. బాధతో.. ఉద్వేగంతో చెప్తున్నా.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు జయ జయ హే తెలంగాణ పాటకు గౌరవం దక్కాలని కోరుకున్నారు. ఉద్యమంలో ప్రతి నాలుక మీద, ప్రతి వేదిక మీద జయ జయ జయహే తెలంగాణ పాట నిలిచించింది.. తెలంగాణ గీతం స్ఫూర్తి నింపిన కవులు, రచయితలను కించపరిచే విధంగా గత పాలకుల చర్యలు ఉన్నాయని సీఎం రేవంత్ అన్నారు.అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక్క సభ కూడా జరగలేదని గుర్తు చేశారు. ఊరూరా పాటలతో అందెశ్రీ ఉద్యమానికి ఊపిరిలూదారని అన్నారు. కానీ, తెలంగాణ సాకారమైన తర్వాత ఆ పాట మూగబోయింది. ఆయనను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పాలకుల దృష్టిలో పదేళ్లు మూగబోయి ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్యం గానమై నిలిచిందన్నారు. . తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిని కనుమరుగు చేసే ప్రయత్నం ఆనాడు జరిగిందన్నారు. కవి రాసే పెన్నుల మీద మన్ను కప్పితే.. అవి గన్నులై మొలకెత్తుతాయ్.. మీ గడీలను కుప్పకూలుస్తాయ్ అన్న నినాదాన్ని అందెశ్రీ నిజం చేశారని సిఎం రేవంత్ అన్నారు. ప్రజలు కోరుకున్న జయ జయహే తెలంగాణను.. రాష్ట్ర గీతంగా ప్రకటించడమే కాకుండా.. ప్రతి బడిలో పాడాలి, పాఠ్య పుస్తకాల్లో రాయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో.. అంత చైతన్యవంతులని తెలంగాణ ఉద్యమమే రుజువు చేసిందన్నారు.ఈ గడ్డ మీద ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని, అందుకు నడుస్తున్న చరిత్రే సాక్షాత్కారమని అన్నారు. ఎన్ని వజ్రాలు ఉన్నా.. కోహినూరు వజ్రం ప్రత్యేకం. అలాగే ఎందరు కవులు ఉన్నా.. డా.అందెశ్రీ ప్రత్యేకంఅని సీఎం అన్నారు. తెలంగాణ ప్రాంతం ఎంత ప్రేమ చూపిస్తుందో.. అంతే పోరాటాన్ని కూడా చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు, కవులు, కళాకారులూ ఎన్నో పోరాటాలు చేశారు.. గతంలో నిజాం సర్కార్ వాళ్ళను సైతం ఎదురొడ్డి పోరాడిన చరిత్ర తెలంగాణకు ఉందని సీఎం చెప్పారు.

# స్థానిక ఎన్నికల్లో 50శాతం మించకుండా రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

దాటకుండా ఎస్సీ , ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన ఈ జీవో ప్రకారం బీసీలకు సర్పంచ్, వార్డు స్థానాల్లో 23 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి. ఇదిలావుంటే వచ్చే వారంలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. జిల్లా స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లు, అధికారులు చేపట్టాల్సిన బాధ్యతలు, భద్రతా చర్యలు, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సమావేశంలో స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈసీ చర్యలు అధికార యంత్రాంగాన్ని ఉత్సాహపరుస్తున్నాయి. మరోవైపు.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సన్నాహాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ రాణి కుమిదిని, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల నిర్వహణలో ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, శాంతిభద్రతల నిర్వహణ సులభతరం చేయడానికి ప్రతి జిల్లాలో ఎన్నికలను మూడు దఫాలుగా నిర్వహించాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా ఒక ప్రాంతంలోని ఎన్నికలు పూర్తయిన తర్వాత, మరొక ప్రాంతంలో ఎన్నికలకు మధ్యలో రెండు రోజుల విరామం ఉండాలని డీజీపీ అభిప్రాయపడ్డారు. ఈ విరామం వలన సిబ్బందికి, భద్రతా బలగాలకు తగిన సమయం లభిస్తుందని, బందోబస్తు నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన రోజు ఫలితాలు సాయంత్రం ప్రకటిస్తున్న నేపథ్యంలో ర్యాలీలు నిర్వహించే అవకాశం ఉన్నందున రెండు రోజుల విరామం అవసరమని స్పష్టం చేశారు.

# మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్

**హైదరాబాద్,నవంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. వరుస ఎన్‌కౌంటర్ల తరవాత తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 25 మంది మహిళా మావోలు ఉండగా.. 12 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు వంటి పలువురు అగ్రనేతలు ఉన్నారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టుల నుంచి పోలీసులు భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. 303 రైఫిల్స్, జీ-3 రైఫిల్స్, ఎకె47లు, భారీగా బు÷-లలెట్స్ స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. మిగతా 34 మంది మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని తెలిపారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు చెప్పారు. అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వీరంతా జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకొచ్చినట్లు డీజీపీ వెల్లడించారు. లొంగిపోయిన వారంతా తమ ఆయుధాలను కూడా అప్పగించినట్లు తెలిపారు. 37 మందికి తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.25 వేలు అందజేశారు. ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉంది. వీరితోపాటు లొంగిపోయిన మావోయిస్టులందరిపైనా కలిపి మొత్తం రూ.1.41కోట్ల రివార్డు ఉంది. ఆ మొత్తాన్ని వారికే అందజేస్తాం అని తెలిపారు. తెలంగాణకు చెందిన వారికి ప్రభుత్వం ఇస్తున్న పునరావాస ప్యాకేజీ అందిస్తాం. మిగతావాళ్లు కూడా తొందరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అన్నారు. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, పాక హనుమంతు అలియాస్ గణెళిశ్,బడె చొక్కారావు అలియాస్ దామోదర్ ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్ర కమిటీలో 10 మంది ఉన్నారు. వీళ్లంతా వీలైనంత త్వరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. మావోల లొంగుబాటు సందర్భంగా ఆయన పలు అంశాలు వివరించారు. ఏ రకంగా బయటికి వచ్చినా.. మావోయిస్టులను అన్ని విధాలుగా ప్రభుత్వం చూసుకుంటుందని డీజీపీ అన్నారు. మీడియా ద్వారా వచ్చినా, ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా వచ్చినా, రాజకీయ నాయకుల ద్వారా వచ్చినా తాము స్వాగతిస్తామని డీజీపీ పేర్కొన్నారు. మావోయిస్టులు పార్టీ పరంగా విబేధాలు, ఆరోగ్య కారణాలు, ఇలా అనేక కారణాలతో బయటికి వస్తున్నారని డీజీపీ తెలిపారు. 'తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా ఉన్న ఆజాద్ 30 ఏళు ్లగా అజ్ఞాతంలో ఉన్నాడు. ములుగు జిల్లాకు చెందిన ఆజాద్ మీద రూ.20లక్షల రివార్డ్ ఉంది. అప్పాసి నారాయణ మీద రూ.20లక్షలు రివార్డ్ ఉంది. మిగతా వారికి రూ.25 వేలు చొప్పున ఇస్తున్నామని డీజీపీ తెలిపారు. 11 నెలల్లో 465మంది మావోయిస్టులు లొంగిపోయారని, వీరిలో 59మంది తెలంగాణకు చెందిన వారని డీజీపీ వెల్లడించారు.

# 5లక్షల కోట్ల భూములకు రెక్కలు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో.. అజామాబాద్ పారిశ్రామిక భూములను క్రమబద్ధీకరించినప్పుడు.. ఎస్‌ఆర్‌ఓ రేట్ల కంటే 100శాతం నుంచి 200 శాతం అధికంగా వసూలు చేయాలని ఒక చట్టం చేశాం. కానీ, కాంగ్రెస్ కేవలం 30 శాతానికే అప్పగించాలని చూస్తోంది. 7 రోజుల్లో దరఖాస్తులు 7 రోజుల్లో ఆమోదాలు 45 రోజుల్లో పూర్తి క్రమబద్ధీకరణ ఎవరికి లాభం చేకూర్చడానికి ఈ వేగవంతమైన పక్రియ అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు తీరని నష్టం చేస్తున్నారు. రెండు సంవత్సరాల బ్జడెట్‌కు సరిపడా నిధులు వచ్చే నిర్ణయాన్ని ఏకపక్షంగా ఎలా తీసుకుంటారని నిలదీసారు. మంత్రిమండలి, అసెంబ్లీలో చర్చించకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారు? రూ.లక్షల కోట్ల విలువైన భూములను ఆగమేఘాల మీద ఎలా అప్పగిస్తారు? రెండు నెలల్లోనే పక్రియ అంతా పూర్తి చేయటం వెనుక కుట్ర ఏమిటి? భూములను బహిరంగ మార్కెట్‌లో వేలం వేస్తే.. రూ.5లక్షల కోట్లు వస్తాయి. ప్రభుత్వ అవసరాలకు కూడా భూమి లేకుండా ఎలా విక్రయిస్తున్నారు. కాలుష్య కారక పరిశ్రమలను మాత్రమే ఓఆర్‌ఆర్ అవతలకు పంపించాలనేది పాలసీ. కానీ, ఈ ప్రభుత్వం గ్రీన్ ఇండస్ట్రీలను కూడా బయటికి పంపిస్తోంది. 9,290 ఎకరాల భూముల ద్వారా కాంగ్రెస్ నేతలు జేబులు నింపుకొంటు న్నారు. పరిశ్రమల కోసం ఇచ్చిన భూములను మల్టీపర్పస్ అవసరాలకు ఎలా అనుమతిస్తారు. భారీ కుంభకోణంపై కేంద్రంలోని భాజపా ఎందుకు స్పందించటం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# రాష్ట్రపతికి గవర్నర్, సిఎంల వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి)

బయలుదేరి వెళ్లారు. బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సిఎం రేవంత్ రెడ్డిలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిఎం ము÷-మకు జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మేయర్ విజయలక్ష్మి కూడా పాల్గొన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌ను మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్ కలుసుకున్నారు. మర్యాదపూర్వకంగానే కలిసినట్లు తెలిపారు. యాదవ్‌ను సిఎం సాదరంగా ఆహ్వానించారు.

# 9 మంది నాన్ కేడర్ ఎస్పీల బదిలీ

**హైదరాబాద్, నవంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):**తెలంగాణలో తొమ్మిది మంది నాన్ క్యాడర్ ఎస్పీలను ప్రభుత్వం శనివారం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటెలిజెన్స్ ఎస్పీలుగా పీ కరుణాకర్, ఎస్వీఎన్ శివరామ్, ఆర్ జగదీశ్వర్‌రెడ్డిని బదిలీ చేసింది. సైబరాబాద్ ఎస్‌బీ డీజీపీగా వైవీఎస్ సుధీంద్ర, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీగా సాయిశ్రీ నియామకమయ్యారు. హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీగా వి అరవింద్ బాబు, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీగా ధార కవిత, గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్‌గా రవీందర్‌రెడ్డి, సీఐడీ ఎస్పీగా ఎన్ అశోక్ కుమార్ బదిలీ నియామకమయ్యారు. ఇది లా ఉండ గా శుక్రవారం ప్రభుత్వం 32 మంది ఐపీఎస్ అధికా రులను బదిలీ చేసిన విషయం తెలిసిందే. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఉన్నతాధి కారుల బదిలీలు చేపట్టింది. 32 మంది అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ రామకృష్ణారావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# పోలీసుల విచారణలో సహకరించని రవి

## విదేశీ సంస్థలపై సంబంధాలపై మౌనం

## మూడోరోజు ముగిసిన విచారణ




**హైదరాబాద్, నవంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):**సినిమాల పైరసీ కేసులో ఐ బొమ్మ ఇమంది రవి పోలీసుల విచారణ శనివారం మూడో రోజు ముగిసింది. ఐదు రోజుల కస్టడీలో భాగంగా ఇమంది రవికి ఏజెంట్లు, గేమింగ్ యాప్‌ల నిర్వాహకులతో ఉన్న సంబంధాలపై పోలీసులు ఆరా తీశారు. పైరసీకి ఎవరు సహకారం అందిస్తున్నారు.. తెర వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారనే విషయాలపై పోలీసులు ప్రశ్నించారు. సైబర్ నేరాలకు ఐ బొమ్మ సైట్‌ను నేరగాళ్లు వేదికగా మలుచుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సినిమాల సేకరణ, సైట్‌లో అప్‌లోడ్‌కు సంబంధించిన వివరాలను పోలీసులు అడిగి తెలుసుకున్నారు. అయితే, విచారణలో పోలీసులకు రవి సహకరించడం లేదని సమాచారం. పోలీసులు అడిగిన ప్రశ్నలకు పొంతనలేని సమాధానాలు చెబుతున్నాడని తెలిసింది. యూజర్ ఐడీ, పాస్‌వర్డులు అడిగితే గుర్తు లేదు.. మరిచిపోయానని రవి సమాధానం చెప్పినట్లు సమాచారం. ఎథికల్ హ్యాకర్ల సహాయంతో హార్డ్‌డిస్క్‌లు, పెన్ డ్రైవ్‌లను పోలీసులు ఓపెన్ చేస్తున్నారు. ఫ్రాన్స్, నెదర్లాండ్‌లో మెయిన్ సర్వర్లు ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. బ్యాంక్ ఖాతాల విషయంలోనూ రవి నోరువిప్పలేదని.. రవి అకౌంట్ల వివరాలు ఇవ్వాలని పలు బ్యాంకులకు పోలీసులు మెయిల్ పంపారు. ప్రతీరోజూ 20 రోజులకు ఒక్కో దేశానికి రవి వెళ్లాడని.. దీనిపై ప్రశ్నిస్తే తనకు విదేశీ పర్యటనలంటే ఇష్టమని.. అందుకే వెళ్లాలని రవి చెప్పినట్లు తెలియవచ్చింది. రవి పర్యటించిన దేశాల్లో పైరసీ లింకుల కూపీ లాగుతున్నారు పోలీసులు.

# విశ్వప్రేమకు ప్రతిరూపం సత్యసాయి

(మొదటి పేజీ తరువాయి)

బాబా బోధనలు ఎంతోమందని ప్రభావితం చేశాయని అన్నారు. లక్షలాది మందికి మార్గం చూపాయని వ్యాఖ్యానించారు. పుట్టపర్తికి వచ్చిన రాష్ట్రపతికి సీఎం, మంత్రులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పుట్టపర్తిలోని పూర్ణచంద్ర ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముర్ము పాల్గొన్నారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారని కొనియాడారు. బాబా సందేశంతో కోట్లాదిమంది భక్తులు మానవ సేవ చేస్తున్నారని ప్రశంసించారు. సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించారని కీర్తించారు. ఈ ట్రస్టుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు ఆమె వెంట ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఉన్నారు. అంతకుముందు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి చంద్రబాబు, లోకేశ్ ఘన స్వాగతం పలికారు.

# సత్యసాయి ఆశిస్సులతో అగ్రస్థానానికి భారత్

(మొదటి పేజీ తరువాయి)

సందర్శించారు. సమాజ సేవ కోసం సత్యసాయిబాబా నాయకులను తయారు చేశారు. విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని లోకేశ్ ఆహ్వానించగానే అందరూ స్వాగతించారు. విద్యార్థులు దేశ నాయకులుగా ఎదుగుతారనేందుకు ఇదే నిదర్శనం. జీవితంలో ప్రతి రోజూ చాలా కీలకం. మానవ జీవితాలు యాంత్రికంగా, ఆధ్యాత్మికంగా సాగుతున్నాయి. విద్యాసంస్థ ద్వారా క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం నేర్పుతున్నారు. విద్యార్థులకు నైతిక విలువలు నేర్పే కేంద్రంగా సత్యసాయి విద్యాసంస్థ విలసిల్లుతోందని ఉప రాష్ట్రపతి అన్నారు. అంతకుముందు శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకల్లో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పాల్గొన్నారు. సత్యసాయి మహా సమాధి వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ తదితరులు ఉన్నారు. అనంతరం.. పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు.వ్యక్తిత్వ కేంద్రంగా సత్యసాయి వర్సిటీ నిలుస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 'సత్యసాయి వర్సిటీ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుంది. ప్రత్యేక ఆశయంతో సత్యసాయిబాబా భూమిపైకి వచ్చారు. సత్యసాయి.. భగవాన్ సాయి సిద్ధాంతం వ్యాప్తి చేశారు. క్రమశిక్షణ, ప్రేమ, సేవాభావం కలిగి ఉండాలని చెప్పారు. భారత్.. వేల ఏళ్లుగా ఆధ్యాత్మిక భావనలతో వర్ధిల్లుతోంది. వసుధైక కుటుంబం.. ప్రపంచమంతా ఒకే కుటుంబం అనేది మన సంస్కృతిలో ఉంది. సత్యసాయి విద్యాసంస్థ నైతికత, విలువలతో కూడి ఉంటుంది. విద్యార్థులకు ఆధ్యాత్మికత, సేవాభావాన్ని విద్యాసంస్థ నేర్పిస్తుంది. అందరినీ ప్రేమించాలి.. సేవ చేయాలి అనేది భగవాన్ సాయి సిద్ధాంతం. సహాయ గుణం కలిగి ఉండాలే కానీ, ఎవరినీ నొప్పించవద్దనేది సిద్ధాంతం. సత్యం, ధర్మ, శాంతి, ప్రేమ, అహింస అనే ఐదు సూత్రాలు చెప్పారని సీఎం అన్నారు.

# తెలంగాణలో డిసిసి అధ్యక్షుల నియామకాలు

**న్యూఢిల్లీ,నవంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. ఖాళీగా ఉన్న డిసిసి పదవులను భర్తీ చేసింది. క్షేత్రసత్యాయిలో ప్రజలను సమీకరించేందుకు ఎమ్మెల్యేలకు పలుచోట్ల బాధ్యతలు అప్పగించింది. ఈ క్రమంలో తెలంగాణ డీసీసీలకు కొత్త అధ్యక్షులను ఏఐసీసీ ప్రకటించింది. 30 జిల్లాలకు డీసీసీ అధ్యక్షులను నియమించి వారి పేర్లను విడుదల చేసింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిధిలోని జిల్లాల కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షులను నియమిస్తూ వారి పేర్లు వెల్లడించింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడి ఆమోదం మేరకు ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఇందులో ఆదిలాబాద్ - డాక్టర్ నరేష్ జాదవ్,ఆసిఫాబాద్ - ఆత్రం సుగుణ, భద్రాద్రి కొత్తగూడెం -దేవి ప్రసన్న, భువనగిరి - బీర్ల ఐలయ్య, గద్వాల - రాజీవ్ రెడ్డి, హన్మకొండ - ఇనిగాల వెంకట్రామి రెడ్డి, హైదరాబాద్ - సయ్యద్ ఖలీద్ సహిపుల్ల జగిత్యాల - నందయ్య, జనగాం - ధన్వంతి, జయశంకర్ - భూపాల పల్లి కరుణాకర్,కామారెడ్డి - మల్లికార్జున ఆలెలను నయిమించారు. ఇందులో కొందరు కార్పోరేషన్ ఛైర్మన్లు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

# ప్రపంచ సంరక్షుడిగా హిందూ సమాజం

(మొదటి పేజీ తరువాయి)

హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచమే ఉనికి కోల్పోతుందని అన్నారు. ఇండియాలో ఉన్నవారంతా హిందువు లేనని, హిందూ వారసత్వానికి చెందినవారే ముస్లింలు, క్రిస్టియన్లని చెప్పారు. దేశ పటిష్టతకు ఆర్థిక స్వావలంభన చాలా కీలకమని మోహన్ భాగవత్ అన్నారు. దేశ నిర్మాణంలో మిలటరీ సామర్థ్యం, నాలెడ్జ్ కెపాసిటీకి సమ ప్రాధాన్యత ఉందని చెప్పారు. దేశ నిర్మాణం జరగలాంటే బలం కావాలని, బలం అంటే ఆర్థిక సామర్థ్యమని చెప్పారు. ఆధిపత్యం అనే పదానికి ఒక్కోసారి విపరీత అర్థం వస్తుందన్నారు. అయితే మన దేశ ఆర్థిక వ్యవస్థ ఎవరిపైనా ఆధారపడకూ డదని అన్నారు. ఇదేమంత కష్టమైన పని కూడా కాదని చెప్పారు. నక్సలిజం తగ్గుముఖం పట్టడంపై మాట్లాడుతూ, నక్సలిజాన్ని ఇంకెంత మాత్రం సహించేది లేదని సమాజం నిర్ణయించుకోవడమే ఇందుకు కారణమని అన్నారు. బ్రిటిష్ వారిపై జరిగిన స్వాతంత్య్ర పోరాటాన్ని ఈ సందర్భంగా ఆయన ఉదహరించారు. 'బ్రిటిష్ సామ్రాజ్యంలో రవి అస్తమించడు. కానీ ఇండియాలో వారి సూర్యు డు అప్పటికే అస్తమించాడు. 90 ఏళ్లపాటు ప్రయత్నాలు సాగించాం. అణచివేతకు ఎన్నడూ తలవం చలేదు. కొన్నిసార్లు మన గళం బలహీనంగా ఉండి ఉండవచ్చు, కొన్ని సార్లు బలంగా వినిపించి ఉండవచ్చు. కానీ మన గళం ఎన్నడూ మూగవోలేదు' అని మోహన్ భాగవత్ వివరించారు.

# దేశ అభివృద్ధిలో మైలురాయి

(మొదటి పేజీ తరువాయి)

పోస్టు చేశారు. వీటితో ఉద్యోగుల భద్రత మరింత బలోపేతమవుతుందని, వేతనాల హామీ ఉంటుందని పేర్కొన్నారు. కార్మికుల గౌరవం, హక్కలకు ప్రాముఖ్యత లభిస్తుందని వివరించారు. గిగ్ వర్కర్లకు ప్రత్యేక రక్షణతో పాటు మహిళలకు మరింత సమానత్వం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. భారత కార్మిక విధానాలను అంతర్జాతీయ ప్రమాణాలకు సమీపంలోకి తీసుకువచ్చే కీలక అడుగు అని వివరించారు. ఈ చరిత్రాత్మక సంస్కరణను ఆమోదించిన ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలిపారు.

# అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన భట్టి

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించిన రోల్ నంబర్ 52ని నేను చూశాను. నాకు ఎంతగానో నచ్చింది, మనసుని హత్తుకునే మంచి సినిమా తీసినందుకు దర్శకుడిని వారి టీమ్ ను అభినందిస్తున్నాను. అన్నపూర్ణ కళాశాలలో ఎందరో ప్రతిభావంతులు, వారి ప్రతిభ గురించి అక్కినేని నాగార్జున స్వయంగా నాతో మాట్లాడారు, అదే నన్ను ఇన్స్పైర్ చేసింది. మీ అందరిని కలవడానికే ఇక్కడికి వచ్చానని అన్నారు. అక్కినేని నాగార్జున మాట్లాడుతూ ' నా తండ్రి తెలుగు చిత్ర పరిశ్రమను చెన్నై నుండి హైదరాబాద్‌కు తరలి వచ్చినపుడు ఆయన విజన్ కు అనుగునంగా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించబడింది. నేడు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో భారతదేశంలోని అత్యుత్తమ సంస్థలలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటిగా నిలిచింది. అన్నపూర్ణ కళాశాల భవిష్యత్ కథకులను పెంపొందించాలనే తన కలను కొనసాగిస్తోంది. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ రోజు మా స్టూడియోస్ ను సందర్శించడం మాకు గౌరవంగా ఉంది. ప్రపంచ సినిమాలో తెలంగాణ వృద్ధికి మద్దతు ఇవ్వడానికి మేము ఎప్పుడు రెడీగా ఉంటామమని అన్నారు. అనంతరం డిప్యూటీ ముఖ్యమంత్రి అన్నపూర్ణ స్టూడియోస్, సౌండ్ / విజన్ భారతదేశంలో మొట్టమొదటి డాల్బీ ఫెసిలిటీ సినిమాను కూడా సందర్శించారు. ప్రపంచ స్థాయి సౌకర్యాలు మరియు అత్యాధునిక సాంకేతికత వివరాలు అడిగి తెల్సుకుని నాగార్జునను మెచ్చుకున్నారు.

## చట్టాల గురించి తెలుసుకుందాం

# భవిష్యత్తును కాపాకుందాం







### వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి బి నిర్మలా గీతాంబ హితవు.

**వరంగల్, న్యాయ విభాగంనవంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎస్ వి ఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, హనుమకొండలో "చట్టాల అవగాహన మరియు యువతపై ప్రభావం" అనే అంశంపై నార్కోటిక్స్, పోక్సో, యాంటీ-ర్యాగింగ్ మరియు స్ట్రెస్ మేనేజ్‌మెంట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఛైర్‌పర్సన్ వి.బి. నిర్మలా గీతాంబ హాజరయ్యారు.జ్యోతి ప్రజ్వలనం చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. సాయి కుమార్, హనుమకొండ సీనియర్ సివిల్ న్యాయమూర్తి వి. ఉషా క్రాంతి, హనుమకొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పులి.సత్యనారాయణ, యస్.వి.యస్. డైరెక్టర్ ప్రొ. అజేంద్ర కుమార్ రాథోడ్, నార్కోటిక్స్ డి.ఎస్పీ. పి.రమేష్ కుమార్ మరియు భరోసా సబ్ ఇన్స్పెక్టర్ శ్రావణి, కౌన్సిలర్ నీరజ, హెల్పింగ్ హ్యాండ్ ఎన్జీవో నుండి డి-అడిక్షన్ కౌన్సిలర్ కె.రజిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మంచి భవిష్యత్తును పునర్నిర్మించుకోవాలని సూచించారు. చెడు అలవాట్లకు, చెడు సహవాసాలకు దూరంగా ఉండి, ఒక నిర్ణీతమైన లక్ష్యం ఏర్పరుచుకుని, లక్ష్య సాధనకు కృషి చేయాలని తెలిపారు. ర్యాగింగ్ చట్ట వ్యతిరేకమని, ర్యాగింగ్ కు పాల్పడితే కఠినమైన శిక్షలు ఉన్నందున, ర్యాగింగ్ కు పాల్పడి, తమ ఉజ్వలమైన భవిష్యత్తును కోల్పోరాదని విద్యార్థులకు వివరించారు.ప్రత్యేకంగా టీనేజ్ విద్యార్థులకు డ్రగ్ వ్యసనం, సోషల్ మీడియా దుర్వినియోగం, సైబర్ నేరాలు, డిప్రెషన్, స్నేహితుల ఒత్తిడితో వచ్చే చెడు అలవాట్ల బారి నుండి అప్రమత్తం కావాలని ఆమె గుర్తు చేశారు. మానసిక లేదా భావోద్వేగ సమస్యలు వచ్చినప్పుడు కౌన్సిలర్లను సంప్రదించి, సహాయం తీసుకోవాలని సూచించారు. భారతీయ సాంస్కృతిక విలువలను కాపాడుకోవడం, నైతిక ప్రవర్తన, చట్టాల అవగాహన అవసరాన్ని వివరించారు. సీనియర్ సివిల్ న్యాయమూర్తి కే.పూజ మాట్లాడుతూ.. "విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థల విధులు, లక్ష్యాల గురించి వివరించి, ఎటువంటి న్యాయ సలహాలకైననూ, సమస్యలు ఉన్న వారు 15100 టోల్-ఫ్రీ నంబర్ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం పొందవచ్చునని సూచించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయి కుమార్ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థచే రూపొందించబడిన లఘు చిత్రాలను ప్రదర్శింపజేసి, విద్యార్థులను చైతన్య పరచడం జరిగిందన్నారు. ఎస్వీఎస్ విద్యాసంస్థల చైర్మన్ చైర్మన్ డా. ఈ. తిరుమల్ రావు మాట్లాడుతూ... గత 39 ఏళ్లుగా ర్యాగింగ్ సంఘటనలు ఎస్ వి ఎస్ విద్యాసంస్థల్లో చోటు చేసుకోలేదని ఇందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు". వైస్-చైర్‌పర్సన్ డా. ఈ. సువర్ణ సంస్థ అభివృద్ధి, నాక్ ఏ అక్రిడిటేషన్, యు జి సి, ఆటోనమస్ స్టేటస్ గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమారు 2500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వందేమాతరం 150 సంవత్సరాల మహోత్సవం

- ముఖ్య అతిథులుగా మాజీ శాసన సభ్యులు, జాతీయ నాయకులు
- మార్తినేని ధర్మారావు పాల్గొన్నారు





**నర్సంపేట, నవంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గం, నర్సంపేట పట్టణ కేంద్రంలోని వరంగల్ రోడ్ చౌరస్తా వద్ద మన తల్లి భూమి గౌరవాన్ని ప్రతిధ్వనించే వందేమాతరం జాతీయ గీతం 150 వ సంవత్సరం సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బన్నా ప్రభాకర్ అధ్యక్షతన,భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ కుటుంబ సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులతో కలిసి వందే మాతర గేయం ఆలపించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ధర్మారావు ,రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు స్వతంత్ర ఉద్యమం కోసం జాతిని జాగృతం చేయడానికి ఉద్భవించిన వందేమాతర గీతం ఎంతో మంది ఉత్తేజ పరిచి యువతలో దేశభక్తి నింపి తెల్లవాడిని తరిమి కొట్టి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ప్రతి వ్యక్తిలో దేశభక్తి నిండి ఉండాలని ఎక్కడున్నా దేశం కోసం భారత సంస్కృతిని కాపడం కోసం భారత ఖ్యాతిని ప్రపంచ నలుమూలల వ్యాపింప చేయడం కోసం పనిచేయాలని అన్నారు,

## పీసీడబ్ల్యూ దినపత్రికలో ప్రచురితమైన

# కథనానికి అధికారి స్పందన..

- ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల తారుమారు.. ఊర్లో గందరగోళం" అనే శీర్షికతో.....


PCW
ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల తారుమారు... ఊర్లో గందరగోళం..

**ఖానాపూర్, నవంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** అశోక్ నగర్ గ్రామంలో ఇంద్రమ్మ ఇళ్ల పథకంలో ఒక పేద కుటుంబానికి చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఫస్ట్ లిస్టులో వస్తే వారిని పక్కన పెట్టి మరొక వ్యక్తికి వచ్చినట్లుగా అధికారులు సహకరించి ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. అని "ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల తారుమారు.. ఊర్లో గందరగోళం" అనే శీర్షికతో పి సి డబ్ల్యూ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి మండల అధికారి స్పందించి అశోక్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో జరిగిన అవకతవకలకు అధికారుల తప్పిదం ఏమి జరగలేదు ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలోనే తప్పిదం జరిగిందని అన్నారు. ఫస్ట్ లిస్టులో వచ్చిన లబ్ధిదారులకే మొదటి ప్రాధాన్యత ఉంటుంది. అశోక్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో జరిగిన అవకతవకలపై జిల్లా కలెక్టర్ కి నివేదిక పంపిస్తూ ఫస్ట్ లిస్టులో పేరు వచ్చిన అర్హులకి న్యాయం జరిగేలా చేస్తాం. అని చెబుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని తెలిపారు.

# పంచ పరివర్తన్‌తో సమాజంలో పరివర్తన...

**- గడప గడపకి పంచ పరివర్తన్ విషయాలు తెలియజేసేందుకే ఆర్ఎస్ఎస్ గృహ సంపర్క్ అభియాన్..**

**- పంచ పరివర్తనతో సమాజంలో మార్పు , చైతన్యం...**

**- ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు సీపీ నిరంజనాచారి , పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి..**







**కరీంనగర్,నవంబర్22(పీసీడబ్ల్యూ న్యూస్):** శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పిలుపునిచ్చిన పంచ పరివర్తన్ విషయాలు సమాజంలో పరివర్తన తీసుకురావడానికి ఎంతగానో దోదపడతాయని, పంచ పరివర్తన్ తో సమాజంలో మార్పు , చైతన్యం పరివర్తన వస్తుందని ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు సీపీ నిరంజనాచారి, పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రోజున గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కరీంనగర్ పట్టణంలోని పలు దేవాలయాల వద్ద స్వయం సేవకులు, ఆర్ఎస్ఎస్ బాధ్యులు ముందుగా పూజలు నిర్వహించి, గృహ సంపర్క్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రోగ్రాం లో భాగంగా ఆయా ప్రాంతాల్లో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ బాధ్యులు సీపీ నిరంజనా చారి, పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి లు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్లు పూర్తి పూర్తిచేసుకుని, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక సంస్థగా రూపుదిద్దుకుందని తెలిపారు. సంఘం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి సమాజంలో పెరిగిందన్నారు. ఆ దిశలోనే ఆర్ఎస్ఎస్ ప్రతి ఇంటికి చేరుకోవడానికి గృహ సంపర్క్ అభియాన్ పేరిట కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నేటి నుండి నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వయంసేవకులు గడప గడపకు వెళ్లి పంచ పరివర్తన్ విషయాలు సామాజిక సమరత, కుటుంబ ప్రబోధన్ , పర్యావరణ పరిరక్షణ, సంస్కృతి , సాంప్రదాయాలు, పౌర నియమాలు అనే ఐదు విషయాలు, ప్రాముఖ్యత గురించి సవివరంగా తెలియజేస్తారన్నారు. సమాజంలో పరివర్తన తీసుకురావడానికి ఐదు విషయాలను పరిగణలోకి తీసుకొని ఆచరించినట్లయితే సమాజంలో మార్పు, చైతన్యం , పరివర్తన వస్తుందన్నారు. ముఖ్యంగా గత 100 సంవత్సరాలుగా సంఘము సమాజ పరివర్తన అనే మహా యజ్ఞాన్ని నిరంతరాయంగా హిందూ సంఘటన తో కొనసాగిస్తుందన్నారు . సంపూర్ణ సమాజాన్ని సంఘటితం చేయడం కోసం ఆర్ఎస్ఎస్ చేస్తున్న కృషి కి సమాజంలోని అన్ని వర్గాలు తోడ్పాటు అందించి నప్పుడే దేశం ఉన్నత స్థితికి చేరుకుంటుందని వారు ఈ సందర్భంగా తెలిపారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ

- ఘనంగా అభిషేకాలు,మహా అన్నదాన కార్యక్రమం



**నర్సంపేట,నవంబర్ 21(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 25 వ రజతోత్సవ మండల పూజలు ప్రారంభమైన నేపథ్యంలో తొమ్మిదో రోజు అయ్యప్పస్వామి మహాదివ్య పడిపూజ శనివారం అంగరంగ వైభవంగా జరిగింది.దేవాలయ ప్రధాన స్థల, భవన దాత దోమ కుంట్ల సుమతి సదానందం గురుస్వామి పడిపూజ తాతగా ఉండగా పుష్పాభిషేకం దాత కోగంటి జెసి రామారావు కూతురు కుమారుడు కృష్ణవేణి, వెంకటకృష్ణ, అన్నదాతలుగా బండారి అరవింద్,అక్షయ్, కోగంటి జయశ్రీ రామారావు, జూలూరి జ్యోతి రాజేంద్రప్రసాద్,ప్రతాపని కల్పన సంపత్ లు కుటుంబాల ఆధ్వర్యంలో జరిగాయి.తాంత్రిక పూజారి నంబూద్రి,దేవాలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా వేదమంత్రాలతో నర్సంపేట శ్రీ ధర్మ శాస్త్ర దేవాలయ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా,అధ్యక్షుడు సైపా సురేష్,ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి,కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా ఆధ్వర్యంలో దేవాలయంలో అయ్యప్పస్వామి పడిపూజను కన్నుల పండుగగా నిర్వహించారు.ఉదయం గర్భగుడిలో సుప్రభాతంతో మొదలై గణపతిహోమం కార్యక్రమం,ప్రత్యేక పూజలు చేపట్టారు.అనంతరం అయ్యప్పస్వామికి పడిపూజ, అష్టాభిషేకాలు కళాశాభిషేకాలు చేపట్టగా భక్తులు ఎంతగానో తరించిపోయారు.ఆలయ ట్రస్ట్ సభ్యులు,గురు స్వాములు, భజనబృందం,దేవాలయ అర్చకులు,పలువురు భక్తులు పాల్గొన్నారు.



# బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి




- బేటి బచావో బేటి పడావో అంటూ తొర్రూర్ పట్టణంలో ర్యాలీ నిర్వహణ
- బాలికల బంగారు భవిష్యత్తును నాశనం చేయకండి
- సిడబ్ల్యూసి చైర్ పర్సన్ డాక్టర్ నాగమణి




**తొర్రూరు ప్రతినిధి,నవంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** పూర్వకాలంలో బాల్య వివాహాలకు ప్రాధాన్యత ఇచ్చేవారు పెద్దలు. దాదాపు గత 30 సంవత్సరాల వరకు కూడా అలాంటి వివాహాల కొనసాగుతూ వచ్చాయి. ఇప్పటికీ కూడా కొన్ని గిరిజన ప్రాంతాలలో వారికి అవగాహన లేక బాల్యవివాహాలు జరుగుతూనే ఉన్నారు. గత ప్రభుత్వాలు గ్రామాలలో అవగాహన కల్పించకపోవడంతో బాల్యవివాహాలు జరుపుకుంటూ వచ్చారు. ఇప్పటికైనా తెలంగాణలో కొన్ని పట్టణాలలో కూడా కొన్ని కులాల్లో వివాహాలు బహిర్గతం కాకుండా చేస్తూనే ఉన్నారు. బాల్య వివాహంతో బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటూనే ఉన్నారు. బాల్యవివాహాల నిర్మూలన రహదారులలో ర్యాలీగా నిర్వహించి అవగాహన కల్పించడం కొంతమందికి మాత్రమే తెలుస్తుంది. ఇలా కాకుండా బాల్య వివాహం అనేది పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తే కొంత మేలు కలుగుతుంది పరిశీలకులు భావిస్తున్నారు.బాల్య వివాహాల నిర్మూల చట్టం లో భాగము గా శనివారం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణంలో లో బాల్య వివాహాలు నిర్మూలన నినాదాలు, బేటీ బచావో బేటీ పఢావో నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా సిడబ్ల్యుసి చైర్ పర్సన్ వైద్యురాలు నాగవాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయడం చట్టవిరుద్ధం అని బాల్యవివాహాలు చేసి బాలికల యొక్క బంగారు భవిష్యత్తును నాశనం చేయొద్దని బాల్య వివాహాల నిర్మూలన కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.సిడిపిఓ కమలాదేవి లయన్స్ క్లబ్ సేవా తరుణి అధ్యక్షురాలు శ్రీదేవి, శారద, అంగన్వాడీ సూపర్వైసర్స్, ఆంగన్వాడీ సభ్యులు, మండల లీగల్ సర్విస్ సభ్యులు, హెల్త్ డిపార్ట్మెంట్ నుండి వైద్యులు లు, ఆశాలు,పోలీస్ డిపార్ట్మెంట్, సిడిపియు యూనిట్ , సఖి సభ్యులు, మహిళా సాధికా రత కేంద్రం స్టాఫ్, దత్తు ఒకేషనల్ కాలేజీ యాజమాన్యం మరియు విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు ఏసిపిగా ఐపీఎస్ వసుంధర యాదవ్



**కల్లూరు, నవంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు ఏసిపిగా వసుంధర యాదవ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఏసీపిగా పనిచేసిన రఘు బదిలీపై వెళ్లారు. ఆ స్థానంలో ఐపీఎస్ వసుంధర యాదవ్ బాధ్యతలు స్వీకరించడంతో పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## గృహప్రవేశంలో మంత్రి తుమ్మల



**సత్తుపల్లి ,నవంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):**పట్టణంలో కాకర్లపల్లి రోడ్ నందు గాదె ప్రసాద్ నూతన గృహప్రవేశంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కల్లూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు చందర్ రావు ఆధ్వర్యంలో గండుగులపల్లి వెళ్లి మంత్రి తుమ్మల నాగేశ్వరావు ను మర్యాదపూర్వక కలిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, ఏఎంసీ చైర్మన్ లు,ఏనుగు సత్యం, బైర్ల కాంతారావు ఉబ్బన రాంబాబు, కుంచాల గురవయ్య ,బాల, యూసుఫ్ పలువురు పాల్గొన్నారు

## పోట్రు పుష్పవతికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు , నవంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మండల పరిధిలో యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన యువ నాయకులు పొట్రు ప్రవీణ్ పిన్ని పోట్రు పుష్పవతి శనివారం ఉదయం అనారోగ్య ంతో పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. వారి విషయాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలేపు రామారావు,మాజీ జెడ్పిటిసి కట్ట అజయ్ కుమార్,కాటమనేని వెంకటేశ్వరావు, కాటేపల్లి రజనీకాంత్, మాజీ సర్పంచ్‌లు మాజీ ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక బీఆర్ఎస్ నాయకులు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ బాయ్స్ స్కూల్లో డీసీవో తనిఖీ




**నర్సంపేట నవంబర్22 (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట సోషల్ వెల్ఫేర్ బాయ్స్ స్కూల్ లో డీసీవో అపర్ణ విధుల వారిగా తనికి చేయడం జరిగింది. అకడమిక్ తనిఖీటీచర్ల హాజరు క్లాస్ వర్క్, హోమ్ వర్క్విద్యార్థుల ప్రగతి టైమ్‌టేబుల్ ఫాలో అవుతున్నారా? హాస్టల్ తనిఖీ విద్యార్థుల హాజరు రిజిస్టర్బెడ్డింగ్, రూమ్ క్లీనెస్ డ్రింకింగ్ వాటర్, బాత్‌రూమ్ / టాయిలెట్ హైజీన్హాస్టల్ సూపరింటెండెంట్ హాజరు మెస్ తనిఖీమెస్ మెనూ ప్రకారం భోజనం ఇస్తున్నారా? క్వాలిటీ ,క్వాంటిటీ కిచెన్ క్లీనెస్, స్టోర్ రిజిస్టర్కుక్స్ హాజరు, గ్యాస్ సేఫ్టీ హెల్త్ ,ఫస్ట్ఫస్ట్ ఎయిడ్ కిట్ సిక్నెస్ రిజిస్టర్, తనిఖీ తర్వాత పెండింగ్ లో ఉన్న జీతాలు, ఐసీటీ జీతాల గురించి తెలుసుకొని సకాలంలో వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

## కేంద్రం నాలుగు లేబర్ కోడ్‌ల అమలును బిఎంఎస్ స్వాగతిస్తుంది...

● బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్




**కరీంనగర్,నవంబర్22 (పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్రం నాలుగు లేబర్ కోడ్ ల అమలును బిఎంఎస్ స్వాగతిస్తుందనీబిఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ తెలిపారు. శనివారం రోజున కరీంనగర్లో స్థానిక బిఎంఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ గా మాట్లాడుతూ కార్మిక రంగానికి ఇది చారిత్రాత్మకమైన రోజు భారతదేశం లో ఇంత పెద్ద కార్మిక సవరణ ఇదే మొదటిసారి అన్నారు. ఇందులో వేతనాల కోడ్ 2019, సామజిక భద్రతా కోడ్ 2020, లను సంపూర్ణంగా స్వాగటిస్తూ, పారిశ్రామిక సంబందల కోడ్ 2020, మరియు వృత్తి పరమైన భద్రతా, ఆరోగ్యం, పని ప్రదేశాల్లో పరిస్థితుల కోడ్ 2020 ల విషయం లో బి ఎం ఎస్ జాతీయ నాయకత్వం సవరణలు కోరడమైనది దీనికి కేంద్ర కార్మిక శాఖ మంత్రి మాండవీయ సానుకూలంగా స్పందించి పార్లమెంట్ సమావేశాల ముందు సవరణ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కోడ్ ల అమలు కారణంగా దేశ వ్యాప్తంగా కార్మిక వర్గానికి సామజిక భద్రత తో పాటు న్యాయం జరుగుతుంది అన్నారు. ప్రతి కార్మికునికి నియామక పత్రాలు, కనీస వేతనం, పిఎఫ్,ఈఎస్ఐ వంటి సౌకర్యాలు లభిస్తాయి, నిర్దిష్ట పనిగంటలు దాటితే అదనపు వేతనం చెల్లించాలి. నేటి నుండి కార్మికులకు హక్కు గా రావాల్సినవి ఈ కోడ్ ల ద్వారా లభిస్తాయి అన్నారు. గిగ్ , ప్లాట్ ఫామ్ వర్కర్స్ కి బిఎంఎస్ చొరవతో సామజిక భద్రతతో పాటు పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు చేర్చడం జరిగిందన్నారు. తెలంగాణ లో కార్మికుల ఆర్థిక వెనుక బాటుకు కారణం రాష్ట్ర ప్రభుత్వాలే, ఎన్ని సార్లు కనీస వేతనం చట్ట సవరణ కోసం విన్నవించినా పెడ చెవిన పెట్టి కార్మిక వర్గాన్ని విస్మరించిందన్నారు. జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, నాయకులు నక్క అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి

● గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణం కోసం రూ. 5 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం



**గంగాధర నవంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్‌లో మేడిపల్లి సత్యం మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యం, ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి అవకాశం లభిస్తుంది. విద్యార్థులు తాము కన్న కలలను సాకారం చేసుకోవడానికి విద్య ఒక ఆయుధంగా ఉపయోగపడుతుంది. ఉన్నత విద్యావంతుడైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ విషయాన్ని చక్కగా గుర్తించారు. గంగాధర మండలం తో పాట చుట్టు ప్రక్కల మండలాలకు చెందిన పేద మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచన చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు ఆవశ్యకతను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చొప్పదండి నియోజకవర్గం డిగ్రీ కళాశాలను మంజూరు చేయించారు. దీంతో ఇక్కడి విద్యార్థుల 20 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. డిగ్రీ కళాశాల మంజూరు చేయించితే సరిపోలేదని, కళాశాలకు సొంత భవనం ఉండాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిర్ణయానికి వచ్చారు. మళ్లీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సొంత భవన నిర్మాణానికి రూ. 5 కోట్లు మంజూరు చేయించారు. గతంలో ఎందరో ఎమ్మెల్యేలు వచ్చారు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయిస్తామని హామీలు ఇచ్చారు. వారి హామీలు హామీలుగానే మిగిలిపోయాయి. కానీ తాను ఇచ్చిన హామీని మరచిపోకుండా గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయించారు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుతోపాటు, అంత భవన నిర్మాణానికి రూ. 5 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు చొప్పదండి నియోజకవర్గ ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తాయి.

## మహిళలే కేంద్రంగా సంక్షేమ పథకాలు అమలు

● గంగాధరలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





**గంగాధర నవంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో మహిళలే కేంద్రంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం మధురానగర్ లోని ఓ ఫంక్షన్ హాల్లో శనివారం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు మహిళలకు చీరలను అందజేశారు. అలాగే మండలంలోని గ్రామాలకు చెందిన 31 మంది లబ్ధిదారులకు రూ. 31,03,596 రూపాయల విలువైన కల్యాణ లక్ష్మి చెక్కులు, 34 మంది లబ్ధిదారులకు రూ. 8,57,500 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ మహిళలే కేంద్రంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. మహిళలకు నాణ్యమైన చీరల పంపిణీ వారి ఆత్మ గౌరవానికి తోడ్పాటున అందిస్తుందని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి ఆడపడుచుకు ఇందిరా మహిళా శక్తి చీరను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి ఆర్డర్లు ఇవ్వడం ద్వారా చేనేత కార్మికులకు చేతినిండా ఉపాధి దొరికిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన నాణ్యమైన చీరలను చూసి ఆడపడుచులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు పురుమల్ల మనోహర్,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు రామిడి రాజిరెడ్డి, బూరుగు గంగన్న,రేండ్ల రాజిరెడ్డి,గుజ్జుల బాపురెడ్డి,మంత్రి మహేందర్,గరిగంటి కరుణాకర్,బొంగని సాయన్న,షౌల్,,వంగల శ్రీనివాస్,ముద్దం నగేష్, కనకట్ల తిరుపతి,అట్ల శేఖర్,,దోమకొండ మహేష్,దీకొండ మధు,జితేందర్,కడారి కుమారస్వామి,బీర్ల ఆనంద్,పొత్తూరి ప్రభాకర్,మ్యాక వినోద్,కోలాపురి లక్ష్మణ్,పెద్దోళ్ల రాజేశం,గడ్డం అంజయ్య, గంగాధర ప్రవీణ్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూనిటీ మార్చ్‌కి కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి ఎంపికైన నరెడ్ల ప్రవీణ్ రెడ్డి...



**కరీంనగర్ జిల్లా,నవంబర్22(పీసీడబ్ల్యూ న్యూస్):** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా దేశమంతటా భారత ప్రభుత్వం సంవత్సరం పాటు ఉత్సవాలు నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా భారత ప్రభుత్వం దేశం నలుమూలల నుండి ఎంపిక చేసిన యువ ప్రతినిధులతో ఈ నెల నవంబర్ 23 నుంచి నవంబర్ 30 వరకు వారం రోజుల పాటు యూనిటీ మార్చ్ పేరుతో పాదయాత్ర నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి హుజురాబాద్ మండలం, చిన్నపాపయ్య పల్లె గ్రామానికి చెందిన యువ నాయకుడు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి ఎంపిక కావడం జరిగింది. గతంలో నరెడ్ల ప్రవీణ్ రెడ్డి విద్యార్థి నాయకునిగా విద్యార్థుల సమస్యలపై ఉద్యమించి,ప్రస్తుతం యువమోర్చాలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఈ సందర్భంగా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ 23 నవంబర్ న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుంచి ఈ యాత్ర ప్రారంభమైనాగపూర్,ఇండోర్ మీదుగా గుజరాత్ లోని ఐక్యతా విగ్రహం(స్టాచ్యూ ఆఫ్ యూనిటీ) వరకు వేలాదిమందితో ఐక్యతా యాత్ర ముగుస్తుందని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ముక్కలుగా ఉన్న దేశాన్ని,562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని,వారి స్ఫూర్తితో దేశమంతా ఐక్యతగా ఉండాలని,వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు. గుజరాత్ లో జరిగే ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు హాజరయ్యి ఐక్యతా సందేశాన్ని దేశప్రజలకు ఇస్తారని తెలిపారు. భారత ప్రభుత్వం తరపున కరీంనగర్ జిల్లా నుంచి యూనిటీ మార్చ్ కి ఎంపిక చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి,బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డికి,ఇతర పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

## స్వామియే శరణం అయ్యప్ప.. అయ్యప్ప స్వామికి జై....

- నేడే శ్రీ అయ్యప్ప స్వామి, గణపతి,సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ, శిఖరధ్వజ ప్రతిష్ఠా...

- శ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామిచే యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట

ఉదయం 10.26 నిమిషాలకు...









**తిమ్మాపూర్,నవంబర్22(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్( ఎల్ ఎం డి) గ్రామంలో ఆదివారం రోజున శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్టాపన వేడుక కార్యక్రమాన్ని ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దేవాలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. దేవాలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా, పూలు , విద్యుత్ అలంకరణలతో ముస్తాబు చేశారు. ఆదివారం ఉదయం 10 గంటల 26 నిమిషాలకు శ్రీ శ్రీ అయ్యప్పస్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ, శిఖరధ్వజ ప్రతిష్ఠా, ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి ఆధ్వర్యంలో జరగనున్నాయి. శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా శనివారం రోజున ఉదయం 8:30 నుండి స్వస్తివాచనము, స్థాపితా దేవతా పూజలు, నవగ్రహ, మాతృక, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మాది మండల దేవత మంత్ర హవనములు, క్షీరాదివాసము, మూల మంత్ర హవనములు సాయంత్రం 4.30గంటల నుండి పంచసూక్త హవనములు , రుద్రహవనము, ప్రధాన దేవత మంత్ర హవనములు, మహాస్నపన ము, ధ్యానాది వాస, శయ్యాదివాస, పుష్పాదివాస, ఫలాదివాసములు, షోడశ కళ్యాన్యాసములు, హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగముల కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు అల్పాహార, అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. వేద మూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని, గురు స్వామి కావేటి పరమేశ్వర స్వామిల మార్గనిర్దేశంలో, పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల్లో,సమస్త హిందూ బంధువులు, అయ్యప్ప భక్తులు సకుటుంబ సమేతంగా హాజరై శ్రీ అయ్యప్ప స్వామివారి దివ్యకృప, ఆశీస్సులు పొంది, ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలను విజయవంతం చేయాల్సిందిగా దేవాలయ కమిటీ నిర్వాహకులు ఈ సందర్భంగా కోరారు.

## గంగాధర మండల క్రికెట్ అసోసియేషన్ జట్టు క్రీడాకారులకు టీ షర్ట్స్ స్పాన్సర్స్ చేసిన కొత్త జైపాల్ రెడ్డి



**గంగాధర నవంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్‌లో క్రీడాకారులకు టీ షర్ట్స్ అందజేసిన యాదవ సంఘము జిల్లా అధ్యక్షులు మాజీ సర్పంచ్ నాగారపు సత్యం యాదవ్. గంగాధర మండల కేంద్రంలో ఉమ్మడి జిల్లా క్రికెట్ గ్రేస్ బాల్ టోర్నమెంట్ గత పదిహేను రోజులుగా జరుగుతుంది. ఈరోజు కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ మరియు సోఫా అకాడమీ మధ్యలో హోరా హోరి మ్యాచ్ లో క్రికెట్ అసోసియేషన్ కరీంనగర్ జట్టు గెలుపొందింది ఈ మ్యాచ్ కి ముఖ్యఅతిథిగా యాదవ సంఘము జిల్లా అధ్యక్షుడు నాగారపు సత్యం యాదవ్, యువ నాయకులు ఠాగూర్,చెక్కబండి ప్రశాంత్ రెడ్డి,మోతె శ్రీహరి రెడ్డి, గుర్రం మనోజ్ సాయి కృష్ణ, క్రికెట్ కోచ్ గంట విజయ్, లవకుమార్, ప్రణయ్, ఉపేందర్, రాసురి సంజీవ్, హరిపటేల్, అలషి, వేణు, హరీష్, పాల్గొన్నారు.

# పుట్టినందుకు పొలిశెట్టిగూడెంకు రుణపడి ఉంటా..!

### చాంబర్ ఆఫ్ కామర్స్ దిగుమతి అధ్యక్షులు వడ్డే వెంకటేశ్వర్లు

### పొలిశెట్టిగూడెంలో దిగుమతిశాఖ అధ్యక్షులకు ఘన స్వాగతం

### తొలిసారిగా సొంతఊరు పొలిశెట్టిగూడెం వస్తున్న వెంకటేశ్వర్లకు గ్రామ ప్రజలు బాంబులతో ఘన స్వాగతం.. ఘన సన్మానం







**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** తను జన్మించిన పొలిశెట్టిగూడెంకు రుణపడి ఉంటానని, తను ఈ స్థాయికి ఎదగడానికి తన గ్రామ ప్రజల సహకారం మరువలేనని చాంబర్ ఆఫ్ కామర్స్ దిగుమతి శాఖ అధ్యక్షులు వడ్డే వెంకటేశ్వర్లు అన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ 2025 ఎన్నికల్లో ఖమ్మం రూరల్ మండలం, పొలిశెట్టిగూడెం గ్రామస్తుడు వడ్డే వెంకటేశ్వర్లు దిగుమతి శాఖ అధ్యక్షులుగా ఎన్నికైన విషయం విదితమే. తాను విజయం సాధించి సొంత గ్రామమైన పొలిశెట్టిగూడెంకు శనివారం వడ్డే వెంకటేశ్వర్లు వస్తున్న సందర్భంగా మొదటిగా గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు బాంబుల మూతలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఖమ్మం రూరల్ ఎస్సై వడ్డే వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వడ్డే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తాను మారుమూల గ్రామమైన పొలిశెట్టిగూడెంలో జన్మించి విద్యాభ్యాసం అనంతరం ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఒక మార్కర్ గా, మార్కెట్లో దిగుమతిశాఖ, ఎగుమతిశాఖలకు గుమస్తాగా, ఒక కమిషన్ ఏజెంట్ గా అంచెలంచెలుగా ఎదుగుతూ వ్యాపార పరంగా ఒక నెంబర్ వన్ బ్రాండ్ గా ఎదగగలిగానన్నారు. గ్రామంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ పెద్దల సహకారంతో రామాలయ నిర్మాణం, స్మశానవాటిక ఏర్పాటు, పాఠశాల అభివృద్ధి, ఇలా పలు అభివృద్ధి, పలు సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారాన్ని అందించానని అన్నారు. అదేవిధంగా మన గ్రామానికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో మోడల్ మార్కెట్ గా రూపుదిద్దుకుంటున్న సందర్భంగా గ్రామ రైతులకు మేలు జరిగే విధంగా కృషి చేస్తానన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ లో తనకంటూ ఒక ప్రత్యేకతను సంపాదించానని గ్రామ రైతుల పంటలకు నష్టం జరగకుండా చూస్తానన్నారు. రానున్న మోడల్ మార్కెట్లో రైతులకు గిట్టుబాటు ధర, సకాలంలో చెల్లింపు, ప్రత్యేక విశ్రాంతి భవనం, తగిన గుర్తింపు ఉండే విధంగా కృషి చేస్తానన్నారు. రైతులు దళారుల బారిన పడకుండా తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ప్రజలు రైతులు వడ్డే వెంకటేశ్వర్లను శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ దిగుమతిశాఖ ప్రధాన కార్యదర్శి యర్ర అప్పారావు, ఈసీ మెంబర్లు కందిబండ నరసింహారావు, బండి సతీష్, మల్లెల అప్పారావు, జుట్టుకొండ చైతన్య, రాయపూడి రవి, సిరికొండ వెంకటేశ్వర్లు, సాదే శంకర్, జంగిలి రమణ, సారిక పాపారావు, రాయల శ్రీనివాసరావు, ఏ.ఆర్.కె మధు, సెంట్రల్ ఈసీ నెంబర్లు పోట్ల రామనాథం, వంగవీటి హరీష్, మాటేటి కిరణ్, గిరి 786 లతోపాటు చెరుకు రవి, కొమ్ముగిరి రమేష్, అల్లి సాబు, మామిడాల వెంకటేష్, మాసారపు శ్రీను, మాసారపు సత్యనారాయణ, వడ్డే రామయ్య, వడ్డే కొండయ్య, భూక్య సంతు, కళ్యాణపు రామారావు, అల్లెం సత్యంరెడ్డి, శివ, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# అతివలు అన్నిరంగాల్లో ముందుండాలి...

### • చీరల పంపిణీలో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి...







**మానకొండూరు,నవంబర్22(పిసిడబ్ల్యూ న్యూస్):** అతివలు అన్నిరంగాల్లో ముందుండాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మహిళా ఉన్నతి–తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ తో కలిసి ఆయన మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పాటుపడుతున్నదని చెప్పారు. ఆర్థికంగా బలోపేతమయ్యేలా వారిని ప్రోత్సహిస్తున్నదన్నారు. స్వయం సహాయ సంఘాల ద్వారా మహిళలను కోటీశ్వరులను చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తున్నదని, ఆ క్రమంలో స్వయం సహాయక సంఘాలను ఆర్థిక పరిపుష్టి కల్పిస్తున్నదన్నారు. మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పట్టణాల్లో దినసరి కూలీ పనులు చేసుకునే మహిళలకు, షాపుల్లో పని చేసుకునే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం నెలకు 1500 వరకు ఖర్చు ఆదా అవుతుందని ఆయన చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని ఆయన విమర్శించారు. ఏ వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట పేదలను బీఆర్ఎస్ సర్కార్ మోసం చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నదన్నారు. అయినప్పటికీ ప్రతిపక్షాలు ఇందిరమ్మ ఇళ్ల దశలవారీగా బిల్లుల చెల్లింపు విషయంలో విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. కొత్త రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేకపోయారని ఆయన ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ పాలనతో కాంగ్రెస్ పాలను బేరీజు వేసుకుంటే ప్రజలకు ఎవరి పాలన మంచిదో విదితమవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రజలు ప్రతిపక్షాల మాటలకు మోసపోవద్దని, అన్ని విధాలుగా మంచి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉప ముఖ్యకార్యనిర్వహణాధికారి టి.పవన్ కుమార్, మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి,తహసీల్దార్ విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, సాయిరి దేవయ్య, బోళ్ల మురళీధర్, మ్యాడ తిరుపతిరెడ్డి, వాల అంజుత్ రావు, నాగిశెట్టి రాజయ్య, కనుకం కుమార్, బాకారపు రమేశ్, చలిగంటి ఓదెలు, సహదేవ్,గొల్లెన కొమురయ్య,బి.శ్రీధర్, శ్రీకాంత్, మడుపు ప్రేమ్ కుమార్, కోంద్ర సురేష్, ఇర్ఫాన్, శ్యాంకుమార్, కవిత,దూలం దేవేంద్ర, తమిశెట్టి రాజేశ్,బుర్ర చంద్రాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు 'జయన్న ఫౌండేషన్' చేయూత






### కందుగుల పాఠశాలలకు లక్ష రూపాయల మౌలిక వసతులు కల్పించిన జయన్న ఫౌండేషన్.

**హుజూరాబాద్,నవంబర్22(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్ మండలంలోని కందుగుల గ్రామంలోని ఉన్నత పాఠశాల (జడ్.పి.హెచ్.ఎస్) మరియు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం 'జయన్న ఫౌండేషన్' లక్ష రూపాయల వ్యయంతో విశేష సహాయాన్ని అందించింది. పాఠశాలల్లో అత్యవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరిచారు. ఫౌండేషన్ తమ ఉదారతను మరోసారి చాటుకున్నారు. **తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం:** పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఫౌండేషన్ చర్యలు చేపట్టింది. ఇందుకోసం కొత్తగా మోటారు, పైప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. అంతేకాక, మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీరు కింద స్థాయి నుండి పై ట్యాంకుకు చేరడానికి అవసరమైన మోటారు, పైప్‌లైన్ సౌకర్యాన్ని కల్పించారు. అలాగే, మరుగుదొడ్లలో (బాత్రూమ్‌లలో) కొత్త నల్లా (ట్యాప్) కనెక్షన్లు ఇచ్చి, అవసరమైన మరమ్మతులను కూడా పూర్తి చేయించారు. **విద్యార్థులకు వస్తు సామగ్రి, బాలికలకు ప్రత్యేక కిట్లు:** మౌలిక వసతులతో పాటు, విద్యార్థుల దైనందిన అవసరాల కోసం ఫౌండేషన్ ప్లేట్లు, గ్లాసులను బహూకరించింది. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకంగా ప్లేట్లు, కొత్త పలకలను కూడా అందించారు. ముఖ్యంగా, పాఠశాలలో 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న బాలికల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని వారికి శానిటరీ నాప్‌కిన్స్ కిట్‌లను పంపిణీ చేశారు. **సేవలో నిరంతరాయంగా: గుడిపాటి సరిత– జైపాల్ రెడ్డి:** ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'జయన్న ఫౌండేషన్' ఛైర్మన్ గుడిపాటి సరిత– జైపాల్ రెడ్డి తమ సేవా దృక్పథాన్ని వివరించారు. విద్య, ఆరోగ్య అభివృద్ధికి తమ వంతు సహాయాన్ని నిరంతరం అందిస్తామని స్పష్టం చేశారు. పాఠశాల పిల్లలకు సౌకర్యాలు కల్పించడం తమకు ఎంతో ఆనందాన్ని, "బిరియాని తిన్నంత" సంతోషాన్ని ఇచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు. **వైద్య సహాయంపై ప్రత్యేక శ్రద్ధ:** తమ గత సేవా కార్యక్రమాలను గుర్తుచేసుకుంటూ, గతంలో మండలంలోని సుమారు 1500 మంది గ్రామ ప్రజలకు హైదరాబాద్‌లోని శంకర కంటి వైద్యశాల ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు చేయించి, ఆపరేషన్లు నిర్వహించి లెన్సులు అమర్చినట్లు జైపాల్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో కూడా గాంధీ వైద్యశాల వంటి చోట్ల ఎలాంటి వైద్య సహాయం అవసరమైనా తమ సొంత ఖర్చులతో చేయించడానికి సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. సింగపూర్ గ్రామ ప్రజల కోసం ప్రత్యేకంగా అంబులెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు, ప్రమాదాలు జరిగినప్పుడు హుటాహుటిన హైదరాబాద్ వరకు తరలించే సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను తెలియజేస్తే, వెంటనే స్పందించి సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు కాసం రఘుపతి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బెల్లి రాజయ్య, కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్‌కన్వీనర్ ఇమ్మడి దయాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### ఆదర్శ ఉద్యోగులను అభినందించిన డిపో మేనేజర్ ప్రసూనా లక్ష్మి



**నర్సంపేట నవంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి చేతుల మీదుగా విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబర్చి డిపో ఆధాయానికి కృషి చేస్తున్న ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగతా ఉద్యోగులు అందరూ కష్టపడి పనిచేసి సంస్థకి మరియు డిపో కి మంచిపేరు తీసుకురాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# హలో మాల - చలో ఢిల్లీ

### - రాజ్యాంగ హక్కుల సాధన దళితుల ఐక్యత సభ విజయవంతం చేద్దాం.

### - జాతీయ మాల మహానాడు ములుగు జిల్లా నా యకులు కాళ్ళ రామకృష్ణ



రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఏటూరునాగారం మండలకేంద్రం BRS పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ కాకులమర్రి లక్ష్మీనరసింహారావు గారి ఆధ్వర్యంలో హలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల మహానాడు జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ జిల్లా రథసారథి జన నాయకుడు రెండవ సారి హ్యాట్రిక్ కొట్టిన పైడాకుల అశోకన్న





**ములుగు జిల్లా నవంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లాలో రెండవ సారి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా ఎన్నికైన శ్రీ పైడాకుల అశోక్ మర్యాద పూర్వకంగా మేడారం ఐటిడిఏ లో కలసి పుష్ప గుచ్ఛాం అందజేస్తూ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి జిల్లా నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పంచాయితీ ఎన్నికల నిర్వహణపై పునరాలోచన చేయాలి

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాతనే ఎన్నికలు జరపాలి**

**బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రాములు**



**ములుగు జిల్లా నవంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని బీసీలకు 42 శాతం రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ముఖ్యమంత్రి బీసీలకు చేసిన వాగ్దానాన్ని తుంగలో తొక్కి రిజర్వేషన్లు 50% మించకుండా జీవో నెంబర్ 46 విడుదల చేయడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల ముందు బీసీ డిక్లరేషన్ ప్రకటించి శాసనసభలో బీసీలకు విద్యా ఉద్యోగ రంగాలలో స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లులు ఆమోదించి కేంద్రానికి పంపించింది బీసీలను మభ్యపెట్టడానికేనా అని ప్రశ్నించారు ప్రధానమంత్రి పై ఒత్తిడి తేవడానికి అన్ని రాజకీయ పార్టీల బీసీ సంఘాల ప్రతినిధులతో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామన్న ముఖ్యమంత్రి మాట తప్పడంలో ఆంతర్యం ఏమిటో తెలిసిందే నన్నారు శాసనసభలో బలపరిచిన బిజెపి కేంద్రంలో వ్యతిరేకించడం దానినైజాన్ని తెలియజేస్తున్నదన్నరు బీసీల డిమాండ్స్ ను పైకి బలపరుస్తున్నట్లు ప్రకటిస్తూనే రాజకీయ పార్టీల ఆధిపత్య కులాల నాయకులు బీసీల రిజర్వేషన్లు పెంచకుండా కుట్రలు చేస్తున్నార న్నారు ఈ పరిస్థితులలో బీసీలు చైతన్యంతో సంఘటితమై విద్యా ఉద్యోగ రంగాలలో మరియు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లతో పాటు దేశవ్యాప్తంగా కులగణన చట్టసభలలో 50% రిజర్వేషన్లు మహిళా రిజర్వేషన్లోబీసీ కోటా సకల రంగాలలో మేమెంతో మాకంతా నినాదంతో నిరంతరం పోరాటాలకు సిద్ధంకావాలని బీసీ ద్రోహులకు తగిన గుణపాఠం చెప్పాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు

# క్రీడా దుస్తుల బహుకరణ



**కల్లూరు ,నవంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :**ఎస్జిఎఫ్ అండర్ 17 ఖో ఖో బాలురు, బాలికల జిల్లా జట్లకు క్రీడా దుస్తులను 'క్రీడా చేయూత' స్వచ్ఛంద సంస్థ అందించడం జరిగిందని క్రీడల కన్వీనర్ మండల విద్యాశాఖ అధికారి ప్రత్తిపాటి నివేదిత తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో భువనగిరి చౌటుప్పల్లో ఈ నెల 23,24,25 తేదీలలో జరిగేటటువంటి 69వ తెలంగాణ రాష్ట్ర ఎ.జి.ఎఫ్ ఖోఖో పోటీలలో పాల్గొనే బాలుర జట్లకు, బాలికల జట్లకు క్రీడా దుస్తుల అందించి క్రీడలకు ప్రోత్సహిస్తున్నటు వంటి క్రీడా చేయుత బాధ్యులు గూడూరు కోటిరెడ్డి, ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి, జంగా కోటి రెడ్డి, చేరుపల్లి శ్రీహరి, జి శ్యాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తున్న పాఠశాలల క్రీడల సమాఖ్య కార్యదర్శి యాసా రామారావు, ఖోఖో అసోసియేషన్ బాధ్యులు పుణ్యపుర్తి నరసయ్య, పవన్ కుమార్, బోడా భీమ, టీం కోచ్ సైదులు, కోటి సాంబశివరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, వ్యాయామ దర్శకులను అభినందించారు. ఈ సందర్భంగా క్రీడల కన్వీనర్ పత్తిపాటి నివేదిత, కార్యదర్శి పసుపులేటి వీరరాఘవయ్య క్రీడాకారులను అభినందించి ఆశీర్వదించినారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



**చిట్యాల, నవంబర్ 23 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం చింతగుంట రామయ్య పల్లి గ్రామానికి చెందిన అబ్బేంగుల రవీందర్ అప్పుల బాధతో మరణించినట్లుగా అతని కుమార్తె అబ్బెంగుల శ్రీలత చిట్యాల పోలీసులకు ఫిర్యాదు చేసింది వివరాలు:మృతుడు అబ్బెంగుల రవీందర్, వృత్తి: వ్యవసాయం, చింతకుంట రామయ్యపల్లి నివాసిగత రెండు సంవత్సరాలుగా అప్పులు మరియు వ్యవసాయంలో పంట దిగుబడి రాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు కుటుంబ ఆర్థిక పరిస్థితి మరియు భార్య అనారోగ్య సమస్యలు కూడా ఆత్మహత్యకు కారణమయ్యాయినవంబర్ 7, 2025న సాయంత్రం 6 గంటలకు గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించగా, కుటుంబసభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ నవంబర్ 21, 2025న సాయంత్రం 4 గంటలకు మరణించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు ఫిర్యాదులోని అంశాల మేరకు చిట్యాల SI-II హేమ లత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# మహిళల సాధికారతే రేవంత్ సర్కార్ లక్ష్యం...

- **చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి**







**శంకరపట్నం,నవంబర్22(పీసీడబ్ల్యూ న్యూస్):** మహిళా సాధికారతే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ పునరుద్ఘాటించారు. శనివారం శంకరపట్నం మండల కేంద్రంలోని వెలుగు మండల సమాఖ్య ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని చెప్పారు. అందులో భాగంగా మహిళలకు ఉద్దేశించిన అనేక పథకాలను ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్నదని, చెప్పారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిందని, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు, సొంత ఇల్లు లేని మహిళలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నదని ఆయన వివరించారు. ఇందిరమ్మ పిల్ల లబ్ధిదారులుగా ఎంపికైన మహిళా గ్రూప్ సభ్యులకు ఆ గ్రూపుల ద్వారా రెండు లక్షల రూపాయల మేరకు రుణ సదుపాయం కూడా కల్పిస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు.కోటి మంది స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని, పారిశ్రామికవేత్తలుగా వారిని తీర్చిదిద్దాలనే తలంపుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. మహిళలు అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలువాలన్నదే ప్రభుత్వం సంకల్పమన్నారు. అందుకే మహిళలకు ఆర్థికాభివృద్ధికి, వారి ఉన్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని చెప్పారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు మూడు పర్యాయాలు వడ్డీ లేని రుణాలు ఇచ్చామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ల పేరిట నిరుపేదలను బీఆర్ఎస్ సర్కార్ వంచించిందని ఆయన విమర్శించారు.ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింట కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తున్నదన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు బీఆర్ఎస్ పాలకులకు మనసు రాలేదని, కనీసం కార్డుల్లో పేర్ల నమోదుకు కూడా చేయించలేకపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూర్చేలా పారదర్శకంగా పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. **చెక్కుల పంపిణీ** శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీఎంఆర్,కళ్యాణలక్ష్మిలబ్ధిదారులకు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెక్కులు పంపిణీ చేశారు.శనివారం శంకరపట్నం మండల కేంద్రంలో ఆయన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శంకరపట్నం మండలానికి 21వ విడతలో 25 మందికి 6 లక్షల99 వేల రూపాయల ఆర్థిక సహాయం మంజూరు కాగా, వాటిని ఇప్పుడు చెక్కుల రూపంలో పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.అలాగే మండలంలో 36 మందికి కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను కూడా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉప ముఖ్యకార్యనిర్వహణాధికారి టి.పవన్ కుమార్, మండల అభివృద్ధి అధికారి కృష్ణప్రసాద్, తహసీల్దార్ సురేఖ, పీడీ శ్రీధర్, ఏపీఎం శ్రీనివాస్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ కోరెం శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, పార్టీ నాయకులు బండారు తిరుపతి, గట్టు తిరుపతి, కవ్వ పద్మ, సిహెచ్ పద్మ, మొలంగూరి సదానందం, ఆడెపు అజయ్, చందు తదితరులు పాల్గొన్నారు.

# రహదారులతోనే అభివృద్ధి



**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**రఘునాథపాలెం మండలం శివాయిగూడెం నుంచి మంచుకొండ వరకు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**







**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రహదారులతోనే అభివృద్ధి వేగంగా జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రఘునాథపాలెం మండలం శివాయిగూడెం గ్రామంలో మంచుకొండ నుండి శివాయిగూడెం వరకు రు. 3.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రివర్యులు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం తరపున పుట్టింటి సారే మాదిరి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి, చీర అందజేయాలని అన్నారు. పండుగలా గ్రామాల్లో చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో మౌళిక సదుపాయాలు కల్పన ప్రభుత్వం బాధ్యత అని మంత్రి తెలిపారు. ప్రతి ఇల్లు శుభ్రంగా ఉన్నట్లే ప్రతి ఊరు శుభ్రంగా ఉండాలని అన్నారు. ఊరు శుభ్రంగా ఉంటేనే ప్రజారోగ్యం బాగుంటుందని మంత్రి తెలిపారు. చీడ పీడలు లేకుండా, కోతుల బెడద లేకుండా పామాయిల్ సాగు చేపట్టాలని మంత్రి అన్నారు. పామాయిల్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఎలక్ట్రిసిటీ డిఇ రామారావు, మండల తహసీల్దార్ శ్వేత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బూటకపు ఎన్ కౌంటర్లన్ని ప్రభుత్వ హత్యలే

**ప్రజాస్వామ్యపు గొంతు నులిమేస్తున్నారు**

**సిపిఐ జిల్లా స్థాయి సమావేశంలో కూనంనేని**

**శతాబ్ది ఉత్సవ ముగింపు సభ చరిత్రలో నిలిచిపోవాలి**







**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బూటకపు ఎన్ కౌంటర్లన్ని ప్రభుత్వ హత్యలేనని వీటిపై న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. శాంతిచర్చలు జరిపే అవకాశం ఉన్న కేంద్ర ప్రభుత్వం అందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదని నిరాయుధులుగా దొరికిన మావోయిస్టులను పట్టుకొచ్చి కాల్చి చంపుతున్నారని ఆయన ఆరోపించారు. భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కౌన్సిల్ ప్రజా సంఘాల సంయుక్త సమావేశం శనివారం స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో జరిగింది. కొండపర్తి గోవిందరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ.. కార్పొరేట్లకు ప్రకృతి సంపదను కట్టబెట్టే ప్రయత్నంలో భాగంగానే మావోయిస్టు పార్టీ నిర్మూలన శపథం చేశారని ఆయన తెలిపారు. రాజ్యం పరిధిలో విచారణ జరిపే హక్కు ఉన్న జరపడం లేదని పట్టుకొచ్చి కాల్చి చంపుతున్నారని ఆయన తెలిపారు. మావోయిస్టులు ప్రజల కోసం పని చేస్తున్నారని ఈ దేశంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. మావోయిస్టు ఉద్యమాన్ని నిర్మూలించాలంటే మావోయిస్టులు ఏ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారో ఆ -సమస్యలను పరిష్కరించాలి తప్ప మావోయిస్టు పార్టీ నాయకులను కాల్చి చంపడం కాదని ఆయన తెలిపారు. దండకారుణ్యంతో పాటు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ఉన్న ప్రకృతి సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు మోడీ సర్కార్ యథాశక్తి ప్రయత్నిస్తుందని ఆయన తెలిపారు. మతం పేరుతో ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్న బిజెపి అదే సందర్భంలో సంపన్నులకు ఈ దేశాన్ని తాకట్టుపెడుతుందన్నారు. కేవలం మతం పేరుతో ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం మరో పక్క ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రజలను సమీకరించి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు. చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ దేశం మోడీ పాలనలో తిరోగమనం వైపు వయునిస్తుందన్నారు. **సభ చరిత్రలో నిలిచిపోవాలి :** చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభను ఖమ్మంలో నిర్వహించనున్నట్లు సాంబశివరావు తెలిపారు. డిసెంబర్ 26 నాటికి భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావించి 100 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా 40 దేశాల నుంచి ప్రతినిధులు సౌహార్ధ సందేశాలు ఇచ్చేందుకు వస్తున్నారన్నారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రను సామ్రాజ్యవాద, భూస్వామ్య పెత్తందారి వర్గాలపై పోరాటం, సాధించిన హక్కులు, విజయాలను నేటి తరానికి తెలియజేప్పేందుకే రాష్ట్ర వ్యాప్తంగా జాతాలను నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహాసభల ఉద్యమ సందేశాన్ని ఇంటింటికి అందజేయడం జరుగుతుందన్నారు. ఖమ్మంలో జరిగే ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా లక్ష లాది మందిని సమీకరించనున్నామని ఆయన తెలిపారు. చారిత్రిక సభ తర్వాత కమ్యూనిస్టు పార్టీ పురోగమనం తథ్యమని కూనంనేని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ**

**ఖమ్మం జిల్లా, బోనకల్ లో ఇందిర మహిళా డెయిరీ ప్రహారీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ, శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం**



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి బోనకల్ లో కోటి 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఇందిర మహిళా డెయిరీ ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు బాగు పడతాయని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రత్యేకంగా ఇందిరా మహిళా డెయిరీని ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, ప్రతి ఒక్కరికి చీర తప్పకుండా ఇంటికి అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిఆర్డిఓ సన్యాసయ్య, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ టైక్వాండో క్రీడల్లో బంగారు పతకం అందుకున్న గుగులోతు ప్రియా

**సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న గుగులోతు ప్రియా**

**జాతీయ టైక్వాండోలో బంగారు పతకం జిల్లాకు గర్వకారణమైన గుగులోతు ప్రియా**

**నిరుపేద కుటుంబం నుంచి జాతీయ వేదిక వరకు గుగులోతు ప్రియా**

**ఏకలవ్య గురుకులో చదువుతున్న గుగులోతు ప్రియా దేశానికి బంగారు పతక గౌరవం**

**పేదరికాన్ని జయించిన టైక్వాండో ఛాంపియన్‌జిల్లా యువతకు ప్రేరణ**



**కొరవి నవంబర్ 22(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం సుదనపల్లి జాటోత్ తండాకు చెందిన ఉపేందర్ కూతురు గుగులోతు ప్రియా ఒడిశాలో నిర్వహించిన ఈఎంఆర్ఎస్ 4వ టైక్వాండో జాతీయ క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబర్చి బంగారు పతకాన్ని సాధించడంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. కఠిన పోటీల నడుమ దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులను వెనక్కు నెట్టి ప్రియా విజేతగా నిలవడం విశేషం. ఈ విజయాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యనిర్వాహకులు రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గుగులోతు ప్రియా ఘనంగా ప్రశంసా పత్రాన్ని స్వీకరించింది. కురవి మండలం ఏకలవ్య గురుకులంలో 7వ తరగతి చదువుతున్న గుగులోతు ప్రియా పేద కుటుంబంలో జన్మించినప్పటికీ సంకల్పంతో ముందుకు సాగుతూ మంచి పేరును సంపాదించుకుంది. చిన్నప్పటి నుంచి క్రీడల పట్ల ఆసక్తి, ప్రతిరోజూ క్రమపద్ధతిగా శిక్షణ, కోచ్‌ల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల మద్దతు ఆమె జీవితాన్ని మార్చేశాయి. ఆర్థిక పరిస్థితుల్లో కూడా క్రీడా సామగ్రి కోసం కష్టపడి తన ప్రతిభతో అవకాశాలను సృష్టించుకుంది. తన విజయంపై స్పందించిన ప్రియా "గ్రామం పేరు రాష్ట్రం–దేశం తెలుసుకోవాలని నా కల. కష్టపడి శిక్షణ తీసుకుంటే ఏదైనా సాధ్యమే అని నిరూపించాలనుకున్నాను. భవిష్యత్తులో అంతర్జాతీయ టైక్వాండో పోటీల్లో పాల్గొని దేశానికి బంగారు పతకం తేవాలని సంకల్పించాను" అని తెలిపింది. గుగులోతు ప్రియా ఇంటికి, గ్రామానికి, మండలానికి ఈ విజయం గర్వకారణమైంది. పాఠశాల సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికారు. బంగారు పతకంతో తెలంగాణ పేరు వెలిగించిన ప్రియాకి జిల్లా మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

# అర్హులందరికీ ఇందిరా మహిళా చీరలు అందిస్తాం: నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి





**నర్సంపేట నవంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** నెక్కొండ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వేదికలో మహిళా ఉన్నతి. తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా,ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు .ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామని, అన్నారు నియోజకవర్గంలో చీరలు పంపిణీ నెక్కొండ గ్రామ పంచాయతీ లో పంపిణి చేసుకున్నామని తెలిపారు.రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు.మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి పెండం రామానంద్ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి స్థానిక తహసీల్దార్ వేముల రాజ్ కుమార్ ఇందిరమ్మ చీరల మండల స్పెషల్ ఆఫీసర్ బరుగు శ్రీనివాస్ ఏపీఎంలి కిరణ్ కుమార్ కార్యదర్శి సదానందం మండల సమాఖ్య అధ్యక్షులు రజిత కాంగ్రెస్ పార్టీమండలఅధ్యక్షులు బక్కిఅశోక్ డీసీసీ ప్రధాన కార్యదర్శి లిపెండ్యాల హరిప్రసాద్ ప్రధాన కార్యదర్శి కుసుమ చేన్నకేశవులు వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్ మాదటి శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ రామాలయం చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి కోశాధికారి కేవీ సుబ్బారెడ్డిఉపాధ్యక్షు లు గరికపాటి హన్మంత్ రావు పోలిశెట్టి బాను మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి దుడిమెట్ల కొమురయ్య బొమ్మెరాబోయిన రమేష్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి కక్కెర్ల నాగయ్య నేతల సారంగపాణి మైనార్టీ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అన్వర్ మొహమ్మద్ ఆఫ్జల్ ఇదునూరి ప్రభాకర్ లైశెట్టి వినయ్ తాళ్లపెల్లి చెన్న కేశవులు బూర్గు కొమురయ్య దూదిమెట్ల రాజమౌళి రావుల రాజు మహిళ సంఘ సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవయవాల ఇన్ఫెక్షన్‌తో యువతి మృతి

● **వరస మరణాలతో అంబేద్కర్ నగర్ కాలనీ విలవిల**

● **మృతులపై ఆరా తీయని ప్రభుత్వ యంత్రాంగం**






**సత్తుపల్లి , నవంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన నక్క మోషే సుజాత దంపతుల కుమార్తె నక్క బ్లెస్సి అవయవాల ఇన్ఫెక్షన్ తో శుక్రవారం మృతి చెందింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. సత్తుపల్లి ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసిస్తూ చలాకీగా ఉండే బ్లెస్సి వారం రోజుల క్రితం ఒక్కసారిగా అస్వస్థతకు గురై మలమూత్రాలు ఆగిపోవడంతో హుటాహుటిన బంధువుల సాయంతో పాల్వంచలో వైద్యం నిర్వహించినట్లు తెలిపారు. బ్లెస్సి పరిస్థితి విషమించడంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం యువతి మృతి చెందింది. ఈ ఘటన తెలుసుకున్న పలువురు అంబేద్కర్ నగర్ కాలనీలో ఇలాంటి మరణాలు సర్వసాధారణమైపోయాయని, కాలుష్యంలో బ్రతుకుతున్నాం కాపాడమని 35 రోజుల పాటు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించినప్పటికీ ప్రభుత్వంలో ఎటువంటి చలనంలేదని వాపోయారు. సింగరేణి శైలు బంకర్ వ్యర్థాల భారి నుండి పునరావాసం కోరుకున్న మాకు పునరావాసం కల్పించకపోగా, కాలనీలో వరుస మరణాలకు కారణమైన వాయు, నీటి కాలుష్యాల తీవ్రతపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడం ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతకాలంగా పిన్న వయసుకు చెందిన యువతీ, యువకులు మృతి చెందడంపై కాలనీవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి కాలనీవాసులు త్రాగే నీరు, పీల్చే గాలిపై పరీక్షలు నిర్వహించి కాలుష్య తీవ్రతను అంచనా వేయాలని, కాలనీలో సంభవించే వరస మరణాలపై ఆరా తీయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ముత్యాలమ్మలో మట్టి మాఫియాను తక్షణమే నిలిపివేయాలి

**చట్టాలకు వ్యతిరేకంగా మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిపై తక్షణమే కేసు నమోదు చేయాలి**

**- లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్**



**నర్సంపేట నవంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట మండలంలోని ముత్యాలమ్మ తండా గ్రామం ఏజెన్సీలో 1/70 చట్టం పిసా చట్టం అమలులో ఉన్నది. చట్టాలకు వ్యతిరేకంగా మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిపై తక్షణమే కేసు నమోదు చేయాలి ఐటిడిఏ పిఓ ఏటూరునాగారం తక్షణమే స్పందించాలి తేజావత్ వాసు నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం పరిధిలోని ఏజెన్సీ గ్రామమైన ముత్యాలమ్మ తండా శివారు కు సంబంధి ంచిన భూములపై కన్నువేసిన మట్టి మాఫియా తక్షణమే నిలిపివేయాలి ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల భూములలో గిరిజనేతరులు ఎటువంటి తవ్వకాలు చేసిన అక్రమ నిర్మాణాలు చేసిన ఆ ప్రాంతంలోని గ్రామ ప్రజల తీర్మానం మేరకు మాత్రమే జరగాలి కానీ అక్కడ చట్టాలను తుంగలో తొక్కి ఏదేచ్ఛగా మట్టిని పట్టణాలకు తరలిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలు నిబంధనలు ఎన్ని ఉన్నా అధికార అహంకారంతో ఆ ప్రాంతంలో ఉన్నటువంటి అమాయక గిరిజనులను భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ఎస్సార్ ఎస్పీ కెనాల్ కట్టను తవ్వి మట్టి తీసుకెళ్తున్నారు. దీనిపై ఎస్సారెస్పీ డి సుదర్శన్ రావు సమాధానం చెప్పాలి. అవినీతికి పాల్పడి అక్రమంగా కెనాల్ కట్టను తవ్విస్తున్నారు. తక్షణమే ఆపాలని ఈ అక్రమ దందాపై జిల్లా కలెక్టర్ స్వయంగా సందర్శించి తక్షణమే ఆ ప్రాంతంలో జరుగుతున్నటువంటి మట్టి మాఫియాను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నా ఓ ఈ ప్రాంతంలోని ఎమ్మార్వో ఆర్డీవో ల అండదండలతో సహకరంతో ఏజెన్సీ ప్రాంతం నుండి అక్రమంగా మట్టి పట్టణాలకు తరలిస్తున్నరు. అందుకుని మట్టి తరలించకుండా ఆపవలసిన బాధ్యత జిల్లా కలెక్టర్,ఆర్ డి ఓ గార్లపై ఉన్నది తక్షణమే మట్టి మాఫియాను అరికట్టకపోతే లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో భారీ ఎత్తున రాస్తారోకో ధర్నాలు ఆందోళన కార్యక్రమాలు వందలాదిమంది గిరిజనుల తో చేపడతామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో జాటోత్ బండారం నాయక్ మరియు జాటోథ్ బాలాజీ నాయక్ లూణావథ్ శ్రీనివాస్ నాయక్ నునావత్ పవన్ నాయక్ లాకావత్ బాబ్జి నాయక్ పాల్గొన్నారు.

# నేనున్నాను ధైర్యంగా ఉండండి

● **దేవాలయాల్లో ప్రత్యేక పూజలు**

● **కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్**







**కల్లూరు , నవంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో పేరువంచ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసర సత్యనారాయణ రెడ్డి (బుజ్జి రెడ్డి ) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న తరుణంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ వారిని పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది.అదే విధంగా ఆయనఅంబేద్కర్ నగర్ కాంగ్రెస్ నాయకులు కోనూరు పుల్లయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి గృహానికి వెళ్లి పరామర్శించినారు. పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఉబ్బన సందీప్ కుమారుడు తేజస్విన్ అనారోగ్యంగా బాధపడుతున్న తరుణంలో పరామర్శించి ధైర్యంగా ఉండాలని చెప్పారు. అనంతరం పేరువంచ గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో స్వాముల ఇరుముడి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఇరుముడి కార్యక్రమంలో భాగంగాఆంజనేయ స్వామి గుడిలో స్వాముల ఇరుముడి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వాములకు సద్ది వడ్డించి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేకమైన పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, భాగం ప్రభాకర్, యూత్ మండల అధ్యక్షులు ఆల్లకుంట నరసింహారావు, కేసరి మోహన్ రెడ్డి, కీసర రవీందర్ రెడ్డి, కీసరి మధుసూదన్ రెడ్డి, నోటి కృష్ణారెడ్డి, సొసైటీ డైరెక్టర్ గోపాలరావు, ఉబ్బన రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడి కార్యక్రమంలో కీసర

**కల్లూరు ,నవంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో పేరువంచ గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయములో ఏర్పాటు చేసిన ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకమైన పూజా కార్యక్రమంలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాములు భక్తులకు ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమంను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పేరువంచ గ్రామ కాంగ్రెస్ నాయకులు ,గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మల్లయ్య నిస్వార్థ జీవి: మాజీ ఎమ్మెల్యే సండ్ర

● **కామ్రేడ్ ముంత మల్లయ్యకు నివాళి**





**కల్లూరు, నవంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో చెన్నూరు గ్రామంలో కామ్రేడ్ ముంత మల్లయ్య దశదిన కర్మ సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆయన చిత్రపటానికి పూలమాల వేస్తే నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముంత మల్లయ్య నిస్వార్థ జీవి అని కొనియాడారు. సిపిఎం ఉద్యమ నిర్మాతలలో ఒకరైన మల్లయ్య పోరాట పటిమ కలిగినవాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలేపు రామారావు, మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన వరంగల్ పోలీస్ కమిషనర్



హన్మకొండ,నవంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్): నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడం తో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ రెండవ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము లో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో వున్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని అత్యాధునిక పరికరాలతో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్నీ వరంగల్ కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎదైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకుని సంఘటన జరిగిన స్థలం నుండి రక్త మరకలు, వేలి ముద్రలతో ఇతర సాక్ష్యాధారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని ఈ మొబైల్ వాహనంలో విధులు నిర్వహించేందుకు ఆరుగురు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందజేయడం జరిగిందని సీపీ తెలియజేసారు. ఈ కార్యక్రమం డిసిపి అంకిత్ కుమార్, గుణ శేఖర్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్, శ్రీనివాస్ తో పాటు ఏసీపీ లు, ఆర్. ఐ లు, ఫింగర్ ప్రింట్ ఇన్స్ స్పెక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి




హన్మకొండ,నవంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్): హన్మకొండ జిల్లా లోని "హసన్ పర్తి " మండల పరిధి లోని నాగారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎఫ్.ఎం.ఎం. సోషల్ సర్వీస్ సొసైటీ" హసన్ పర్తి మండల కో..ఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత అధ్యక్షతన "సైబర్ క్రైమ్ నేర రహిత సురక్షిత పాఠశాల మరియు బాలల హక్కుల వారోత్సవాల కార్యక్రమం" మరియు బాలల అక్రమ రవాణా నిర్మూలనపై అవగాహన సదస్సు జరిగినది. ఈ కార్య క్రమంలో ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవా సమితి కో..ఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ మాట్లాడుతూబాలల హక్కుల పరిరక్షణ కొరకు, సమస్యలు లేని సురక్షిత పాఠశాలగా తీర్చి దిద్దుటకు బాల్య వివాహాలు లేని, బాల కార్మికులు లేని, సైబర్ నేరాలు లేని అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అలాగే బాలల పై లైంగిక వేధింపులు, ఇంస్టా గ్రామ్, ఫేస్బుక్, యూట్యూబ్, ట్విట్టర్, స్నాప్ సెట్, ఫొటోస్, వీడియోస్, చాటింగ్, మత్తు పదార్థాల డ్రగ్స్ వినియోగంపై, అక్రమ రవాణా ముఠా దారుల ప్రలోభాలకు గురి కావద్దని అపరిచితుల కు వ్యక్తిగత డీపీ లు, ఎలాంటి సమాచారం ఇవ్వవద్దని విద్యార్థులకు హితోపదేశం చేశారు. మానవ క్రమ రవాణా వివిధ రూపాలుగా రూపాంతరం చెందు తున్నందున దాన్ని అరికట్టడానికి విద్యార్థులు అప్రమత్తం కావాలని ,స్త్రీలకు, బాలికలకు, ఏమైనా ప్రమాదం ఆపద వాటిల్లితే 1098, 100, 112, 1930, 181 టోల్ ఫ్రీ నెంబర్స్ ఎల్లవేళలా పనిచేస్తుందని తెలిపారు.

# జాతీయస్థాయి పోటీల్లో మెరిసిన కేజీబీవీ ఆణిముత్యం

- కబడ్డీ పోటీల్లో వెండి పతకం కైవసం చేసుకున్న బానోతు సునీత
- అభినందించిన న్యూ లక్ష్మీపురం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర



ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) : ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం కస్తూరీబాయి బాలికల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న బానోతు సునీత నవంబర్ 8 నుండి 10 వరకు గోవాలో 'నేషనల్ యూత్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్' నిర్వహించిన 'నేషనల్ యూత్ గేమ్స్ ఛాంపియన్షిప్ – 2025' పోటీలకు రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహించారు. 17 ఏళ్ల వయసు కేటగిరిలో కబడ్డీ పోటీల్లో 4 రాష్ట్రాలతో తలపడి రెండవ స్థానం దక్కించుకొని వెండి పథకం కైవసం చేసుకున్నారని ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం, న్యూ లక్ష్మీపురం కేజీబీవీ కళాశాల స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్ఓ ఇందిరా మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం, న్యూ లక్ష్మీపురం గ్రామం నంద్యా తండాకు చెందిన బానోతు సునీత తమ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతూ జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి, అండర్ 17 కబడ్డీ విభాగంలో వెండి పతకం కైవసం చేసుకున్నారన్నారు. నేషనల్ యూత్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు హేమంత్ పవార్, ప్రధాన కార్యదర్శి అమోల్ సతీష్, ఉపాధ్యక్షులు రాజేంద్ర మండే, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాయక్ సునీతను అభినందించారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే తన లక్ష్యంగా పెట్టుకున్నానని సునీత తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల పిఈటీ పిల్లలమర్రి సునీత, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు సునీతను అభినందించారు.

# లక్ష్యం ప్రకారమే చేప పిల్లల విడుదల

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**మధిర నియోజకవర్గ పరిధిలో 77 లక్షల చేప పిల్లల విడుదల**

**మధిర పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేసిన డిప్యూటీ సీఎం**





ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) : నిర్దేశిత లక్ష్యం ప్రకారం నీటి వనరులలో చేప పిల్లలను విడుదల చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మధిర పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మధిర నియోజకవర్గ పరిధిలో ఉన్న నీటి వనరులలో 77 లక్షల చేప పిల్లలు విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసి మత్స్యకారులకు లబ్ధి చేకూర్చాలని అన్నారు. మత్స్యకారుల ఆర్థిక పరిపుష్టికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యం మాచేతుల్లో వుంది

విదేశీ సంస్కృతీ వద్దంటాం
మన సంస్కృతియే ముద్దంటాం
ఓట్లకోసం మనమంతహిందువులం
బంధువులంటాం.
అధికారంలోకి వస్తాం
రాజ్యాంగంలో వున్నా వాటిని
ఒక్కొకటిగా తొలగిస్తాం.
బ్రాహ్మణ. బనియల చేతుల్లో
దేశ సంపదను పెట్టుతాం.
అడవిలో వున్నా సంపదను దోసుకోవడానికి కాగర్ పేరుతో
ఆదివాసులను చంపుతాం.
వారికి అండగా నిలుస్తున్నా
మావోయిస్టులను ఎంకౌటర్ల పేరుతో
హత్యలు చేస్తాం.
ప్రశ్నించే మేధావులను బయపెట్టానికి
అర్బన్ నక్షలైట్లుగా ముద్రవేస్తాం
ఉపా చట్టం క్రింద జైల్లోవేస్తాం
రాజ్యం మాచెతుల్లో వుంది!


వైదిక. హైందవ. బ్రాహ్మణ మతం
బయటకు రాకుండా జాగ్రత్తపడుతాం
హిందూ పదాన్ని వాడుకుంటాం.
మనమంతా హిందువులంటాం
జై శ్రీరామ్ పేరుతో
జనాలను రెచ్చగొట్టుతాం
నిచ్చెనమెట్ల కుల వ్యవస్థను కాపాడుకుంటాం.అధికారంకోసం
ప్రజలకు ముస్లింలను
శత్రువులుగా చూపెట్టుతాం.
ప్రజల తిరుగుబాటు రాకుండా
కర్మ సిద్ధాంతాన్ని ముందుకు తెస్తాం
పాప పుణ్యం పునర్జన్మ పేరుతో
మెదళ్లకు సంకెళ్లు వేస్తాం.
ఈ జన్మలో మా బతుకు ఇంతే అనే
భ్రమలోకి నెట్టుతాం!

పుణ్యభూమి మన దేశమంటాం
ప్రపంచంలోకెల్లా మన సంస్కృతీ
గొప్పదని చాటుతాం.
ఆడదాంటే అదిశక్తి. పరాశక్తిఅంటాం
ఆడవాళ్లపై అగైత్యం చేస్తాం
అత్యాచారం. హత్యలుచేస్తాం
మళ్ళీ మేమే ధర్మంపై దాడి అని
ఆందోళన చేస్తాం.

జైలుకేల్లిన ఘన స్వాగతలతో
బయటికి వస్తాం
సన్మానాలు. సత్కారలు అందుకుంటాం
రాజ్యం మా చేతుల్లో వుంది!

మా కాళ్ళ కింద బతికేటోళ్ళు
మాతో సమానమంటూ
కొత్త బట్టలు వేసుకుంటే కొట్టి చంపుతాం
గుర్రామెక్కిన చంపుతాం
చేతికి గడియారం పెట్టుకుంటే
చేతిని నరుకుతాం.
మా కళ్లముందే ఒక దళితుడు
బుల్లెట్ బండి నడుపుతే
మా రక్తం సలా సలా మారుగదా
అందుకే మనువు చెప్పిన
సనాతన ధర్మాన్ని అమలు చేసినాం
రాజ్యం మా చేతుల్లో వుంది!

వేల సంవత్సరాలుగామేము
శ్రమ లేకుండా బతకడానికి
సుఖ బోగాలతోరాజ్యమేలనికి
నిర్మించుకున్న సనాతన ధర్మం
అనే గోడను కూల్చుతానంటే
మేము ఎలా ఊరుకోగలం
వాడుహేతువాది. నాస్తికుడైనా
ముస్లింఅయినా క్రైస్తవుడైన
దైవం పేరుతో మేమే చంపుతాం
దేవుడే శిక్షంచిండు అనిప్రచారం చేస్తాం
రాజ్యం మా చేతుల్లో వుంది!



– శ్రీహరి

# కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడుగా 'నూతి'

**- ఖమ్మం నగర అధ్యక్షుడుగా దీపక్ చౌదరి**





ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్): కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా నూతి సత్యనారాయణ, ఖమ్మం నగర అధ్యక్షులుగా నాగండ్ల దీపక్ చౌదరిని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ(ఏఐసిసి) శనివారం ప్రకటించింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శు భాకాంక్షలు తెలియజేశారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులం నిర్మాణం

**• డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**• కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ • మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట కార్యాచరణ**




**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులాలను నిర్మిస్తున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖామంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, టీజీ ఎన్పీడీసీఎల్ ఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లతో కలిసి వైరాలో సుమారు 20 ఎకరాల స్థలంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణ పనులకు, వైరా నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో 18 కోట్ల 46 లక్షలతో చేపట్టిన ఏడు 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు, 58 కోట్ల 50 లక్షలతో చేపట్టిన రోడ్డు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... గేమ్ చేంజర్ గా యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం నిలుస్తుందని అన్నారు. ప్రపంచ స్థాయి పోటీని ధీటుగా ఎదుర్కొనేలా మన విద్యార్థులను తయారు చేసేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులాలు నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి యంగ్ ఇండియా స్కూల్ కు 20 ఎకరాల ప్రాంగణంలో 200 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, సకల సదుపాయాలతో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన ఉండేలా, విద్యా బోధన చేసే స్టాఫ్, ఇతర సిబ్బంది క్వార్టర్స్ సైతం అక్కడే నిర్మిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, ఇతర రంగాలలో ప్రోత్సాహం అందించేలా చర్యలు చేపట్టామని అన్నారు. యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణానికి సంబంధించి 30 కోట్ల నిధులను కలెక్టర్ ఖాతాకు ఇప్పటికే విడుదల చేసామని, పనుల వేగం ఆధారంగా ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షించుకొని బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో అనేక ధరలు పెరిగిన డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జిలను పెంచలేదని, పిల్లలు పోషకాహార లోపంతో అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారని, దీనిని గమనించిన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచడం జరిగిందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు మంచి ఆహారం పెట్టాలని లక్ష్యంతో నిష్ణాతులైన వైద్యులచే కామన్ డైట్ మెనూ తయారు చేసి పకడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు. గురుకులాలను జిల్లా ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ చిన్న, చిన్న సమస్యలను పరిష్కరిస్తున్నారని అన్నారు. ప్రపంచానికి దశ, దిశ నిర్దేశించి స్థాయికి మన విద్యార్థులు ఎదిగేందుకు అవసరమైన ఏర్పాట్లను యంగ్ ఇండియా గురుకులాల్లో కల్పిస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని, మహిళలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం ఇందిరా క్రాంతి పథకం క్రింద వడ్డీ లేని రుణాలు అందించామని, గత టిఆర్ఎస్ హాయంలో వడ్డీ లేని రుణాలు పథకం నిర్వీర్యం చేసిందని తెలిపారు. 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజీ రుణాలు మహిళలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకొని, ఇప్పటివరకు 27 వేల కోట్ల వడ్డి లేని రుణాలు అందించామని అన్నారు. పెట్రోల్ పంపు, సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీకి అద్దె బస్సుల ఏర్పాటు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు వంటి అనేక వ్యాపార అవకాశాలను మహిళా సంఘాలకు తమ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉంటే కుటుంబ వ్యవస్థ బాగుపడుతుందని తమ ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. 53 లక్షల నిరుపేద కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో 52 వేల 19 కుటుంబాలు ఉచిత విద్యుత్ లబ్ది పొందాయని, ప్రజల తరపున 36 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మహిళలు ఎక్కడికైనా ప్రయాణం చేసేలా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. లివైరా లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. వైరా రిజర్వాయర్ కాలువల లైనింగ్ పనులు జరుగుతున్నాయని, ఏ.టి.సి. ను సైతం మంజూరు చేసామని త్వరలోనే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. గిరిజన రైతుల కోసం ఇందిరా గిరిజల వికాసం క్రింద 5 వేల బోర్లను వేయడం జరిగిందని అన్నారు. టీజీ ఎన్పీడీసీఎల్ చైర్మన్ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ... విద్యుత్ శాఖ పరిధిలో గణనీయంగా విద్యుత్ డిమాండ్ పెరిగినా ఎటువంటి కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని అన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో ఏడు 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు 18 కోట్ల 46 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో కూడా ఎటువంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం భవనం, రోడ్డు అభివృద్ధి పనులు, 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణా లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఇది ఉపయోగ పడుతుందని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులం నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి రాజీ లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు నిర్మాణ పనులు పర్యవేక్షించాలని అన్నారు. గురుకులం నిర్మాణ పనులకు అనుసంధానంగా అవసరమైన త్రాగునీటి, విద్యుత్ సరఫరా, ఇతర ఇన్ ఫ్రా పనులు చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మొదటి విడత గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ప్రారంభించిందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు చీర అందుతుందని కలెక్టర్ తెలిపారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. వైరా అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాల కాలంలో 500 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని అన్నారు. సీతారామ కాలువల నుంచి వైరా ప్రాజెక్టుకు నీరు తరలించేందుకు రాజీవ్ లింక్ కెనాల్ నిర్మించామని, వైరా ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల మరమ్మత్తు కోసం నిధులు మంజూరు చేశారని, 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులం నిర్మిస్తున్నామని అన్నారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. లిఅనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసి,1456 స్వయం సహాయక సంఘ సభ్యులకు 153 కోట్ల 60 లక్షల బ్యాంకు లింకేజ్ రుణాలు చెక్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి డైరెక్టర్ బొర్రా రాజశేఖర్, డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకొబ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, డిసి హెచ్ఎస్ డా. రాజశేఖర్, డిఇఓ చైతన్య జైని, డిఐఇఓ రవిబాబు, వివిధ శాఖల అధికారులు, మహిళలు, ఏపీఎంలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం డిపో ఎదుట రూ. 2 కోట్ల స్థలానికి ఎసరు..?



**• అడ్డుకున్న యూనియన్ నేతలు, విశ్రాంత ఉద్యోగులు • సంఘీభావంగా ఇతర యూనియన్ నేతలు • అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేసి, ఆ ఇద్దరిని అరెస్ట్ చేయాలి • ఆర్టీసీ డిపో వద్ద భారీ నిరసన • భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలంటే ఆర్టీసీ బిడ్డలందరు ముందుకు రావాలి**

**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆర్టీసీ కార్మికుల విరాళాలతో కొనుగోలు చేసిన భవనాన్ని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రూ. రెండు కోట్ల రూపాయల విలువ చేసే భూమిని కాపాడేందుకు ఏపీఎస్ ఆర్టీసీ ఎన్ఎంయు యూనియన్ నేతలు, విశ్రాంత ఉద్యోగులు శనివారం ఖమ్మం ఆర్టీసీ డిపో ఎదుట ఆందోళన నిర్వహించారు. ఆర్టీసీలోని ఇతర సంఘ నేతల సైతం వీరికి సంఘీభావంగా నిరసన పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2002 కార్మికులకు, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉండాలని ఖమ్మం డిపో ఎదుట 350 గజాల భవనాన్ని యూనియన్ పేరిట కొనుగోలు చేశారు. నాటి నుంచి ఓ గదిలో యూనియన్ ఆఫీస్ కొనసాగుతుంది. యూనియన్ లోని ఇద్దరు నాయకులు (విశ్రాంత ఉద్యోగులు) అజయ్ కుమార్ ఎల్ ఆర్ కే రావు సుమారు 210 గజాల స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న యూనియన్ నేతలు వారిపై న్యాయపోరాటం చేస్తూనే తాజాగా వారు ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తుండగా అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో శనివారం వారు ఆందోళన చేపట్టారు. ఎన్ఎంయు రీజినల్ సెక్రటరీ ఆర్ వి వీరభద్రం, నాయకులు ఆర్ఎస్ రామారావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ పాండురంగారావు, ఎన్.ఎమ్.యు మాజీ రీజనల్ సెక్రటరీ, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ సెక్రటరీ వీ చక్రధర్ రావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ రీజినల్ ప్రెసిడెంట్ బివి రావు తదితరులు మాట్లాడారు. ఖమ్మం భవన అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ ఆఫీస్ అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. కార్మిక యూనియన్ ద్రోహులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక విరాళాలతో నిర్మించుకున్న ఆఫీసును అక్రమార్కుల నుంచి కాపాడాలన్నారు. యూనియన్ ఆఫీస్ ను అక్రమంగా తన బంధువు బుచ్చి రామారావు పేరుతో, కోర్టు వివాదాల ఉండగా తన కూతురు హర్ష చౌదరి పేరుతో రిజిస్టర్ చేయించుకున్న రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి అజయ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ రీజినల్ కార్యదర్శిగా ఉండి అక్రమంగా ఆఫీసును తన భార్య పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఎల్.ఆర్.కె రావు కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఆర్టీసీ ఎస్.డబ్ల్యూ.ఎఫ్, ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు, విశ్రాంత ఉద్యోగులు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు.



# ఏ.ఐ.ఎఫ్.డి.ఎఫ్ రాష్ట్ర ప్రథమ మహాసభ జయప్రదం చేయండి



**• ఏ.ఐ.ఎఫ్.డి.ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నందు, సిద్దు**

**ఉరవకొండ నవంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఏ.ఐ.ఎఫ్.డి.ఎఫ్ రాష్ట్ర ప్రథమ మహాసభలు డిసెంబర్ 5,6 తేదీల్లో జరిగే అసెంబ్లీ టైగర్ ఓంకార్ నగర్-కర్నూల్ జరిగే కరుపత్రాలను ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విడుదల చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం మూడోసారి వచ్చిన ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020 తీసుకు వచ్చింది. ఇది రాష్ట్రాల ఫెడరల్ హక్కులను కాలరాస్తుందని, రిజర్వేషన్లకు పాతర వేస్తుందని అనేక మంది విద్యావేత్తలు,మేధావులు,చెపుతున్న వారి మాట వినడం లేదు. దీని ద్వారా అశాస్త్రీయమైన పాఠ్యాంశాలను,ఇతిహాసాలను విద్యార్థుల మెదళ్ల లోకి ఎక్కించబోతున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీలను సంక్షోభం లోకి నెట్టాడం,ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయడం లేదు. రాష్ట్రంలో 472 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉంటే 210 కాలేజీలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ లేరు. 26 జిల్లాలకు ఒక్క చోట కూడా రెగ్యులర్ డి. వి.ఇ.ఓ.లు లేరు. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన 13 మంది రీజనల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్లు (ఆర్.ఐ.ఓ)లు ఉండాల్సిన చోట ఒక్క రెగ్యులర్ అధికారి కూడా లేరు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 3600 మంది కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లు,1200 మంది గెస్ట్ ఫ్యాకల్టీ రెగ్యూలర్ జూనియర్ లెక్చరర్లు 1400 మంది ఉన్నారు. 2500 పైగా రెగ్యులర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే కుటుంబంలోని ప్రతి విద్యార్థికి తల్లికి వందనం' పేరుతో ఇస్తామన్న రూ. 15,000/-షరతులు లేకుండా అమలు చేయాలి. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి. రాష్ట్రవ్యాప్తంగా 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెం ట్, స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయి,పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అడ్డంకిగా ఉన్న జీవో 77 రద్దు చేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేలు పోస్టుల్ని భర్తీ చేయాలి. బడ్జెట్లో కేటాయింపులు విద్యారంగంకు కేంద్రలో 10 శాతం రాష్ట్రంలో 30 శాతం నిధులు కేటాయించాలి. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి నామమాత్రంగానే నిధులు కేటాయిస్తుంది. గురుకుల విద్యలయాలలో అవినీతి,అక్రమాలు జరుగుతునాయి. హాస్టల్ విద్యర్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెన్,కాస్మెటిక్ చార్జీలు పెం చకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నది. సొంత భవనాలు నిర్మించి, నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయాలి. అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య పోరాటాలతో పాటు సేవా,అవగామన కార్యక్రమాలు ముందుడి కృషి చేస్తుంది. విద్యార్థులలో పెరుగుతున్న డ్రగ్స్, ర్యాగింగ్, లాంటి దురలవాటులకు వ్యతిరేకంగా విద్యార్థులతో చైతన్యం కల్గిస్తూ, సామాజిక భాధ్యతను గుర్తుచేస్తూ విస్తృతంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. అందరికి విద్యా - ఉపాధి అవకాశాలు కోసం పోరాడుతూనే అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నాము,విద్యార్థులలో అభ్యుదయ భావాలు, దేశభక్తిని పెం పోందిస్తున్నము. అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్) రాష్ట్ర ప్రథమ మహాసభలు రాయలసీమ ఒక్కప్పటి రాజధాని కర్నూలు జిల్లా ఎంపిక చేసుకొని రాష్ట్ర మహాసభలు జయప్రదం ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ జిల్లా నాయకులు తరుణ్,మండల అధ్యక్ష కార్యదర్శులు మధు, కొల్లాయి స్వామి,నాయకులు సాయి,వంశీ, పాల్గొన్నారు.